తంతి తపాలావారి సమ్మె కారణంగా
"పజిల్-8"
ముగింపు తేదీని 15-5-68 తేదీ వరకు
పొడిగించడమైనది
శ్రీ వాణి సాహిత్య పజిల్స్,
వరంగల్-2

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 38



విజయవాడ, బుధవారం 8—5—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

కాశ్మీర్‌లో విద్రోహచర్యలకై తిరిగిదుండగులకు పాకిస్తాన్‌లో శిక్షణ

కేంద్రం అప్రమత్తత: లోక్ సభలో చవాన్ ప్రకటన

షేక్ అబ్దుల్లాపై త్వరపడి చర్య గైకొనబోమని దేశీయాంగమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 7 :

జమ్మూ, కాశ్మీర్‌లో విద్రోహ చర్యలు జరిపేందుకు పాకిస్తాన్ శిక్షణ గిరుపుతున్న దుండగులవల్ల ఏర్పడిన ప్రమాదాన్ని గురించి ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునని, భారత ప్రభుత్వం అప్రమత్తంగానే వున్నదని దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్ సభలో ప్రకటించారు.

శ్రీ ఇంటర్ జె. మల్‌హోత్రా (కాంగ్రెసు) పరికొంతమంది సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి మంత్రి సమాధానమిస్తూ కాశ్మీర్ ప్రభుత్వం కూడా అప్రమత్తంగా వున్నదుననే యుద్ధవిరమణ శేషికి ఆవల అక్రమిత కాశ్మీర్‌లో కొనసాగుతున్న సైనిక కార్యకలాపాలను గురించి వెల్లడించగలిగారని చెప్పారు.

అక్రమిత కాశ్మీర్‌లో పాకిస్తాన్ దుండగులతో 'జమ్మూ, కాశ్మీర్ విముక్తి సంఘటన' అనేది ఏర్పాటు చేయబడింది, కాశ్మీర్‌లో విద్రోహచర్యలు జరపడానికి, ఆత్రాత గెరిల్లా పోరాటం (పారంభించడానికి ఈ సంఘటనను సిద్ధం చేస్తున్నారని 'లండన్ టైమ్స్' పత్రికలో వచ్చిన వార్తలను పై సభ్యులు తమ సావధాన తీర్మానంలో పేర్కొని, ఈ విషయమై ప్రభుత్వం వివరాలు తెలియపరచాలని కోరారు.

శ్రీ చవాన్ సమాధానమిస్తూ, 'టైమ్స్ పత్రిక' వార్తను ప్రభుత్వం చూచినదని, జమ్మూ, కాశ్మీర్‌లోకి విద్రోహ చర్యలకోసం తన ఏజంట్లను పంపాలని పాకిస్తాన్ తతంత్ర ప్రయత్నిస్తున్నదన్న విషయం సభవారికి తెలుసునని అన్నారు.

షేక్ అబ్దుల్లా, మీర్జా అఫ్‌జల్‌బేగ్‌లపై చర్యతీసుకోవాలని సభ్యులు కోరగా శ్రీ చవాన్ నిరాకరించారు.

తన ఏజంట్లను గురించి పాకిస్తాన్ పలు రకాలపేర్లతో ప్రకటిస్తున్నదని, కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సదా అప్రమత్తంగా వున్నవని ప్రజల సహకారంతో దేశభద్రతకు ముప్పువాటిల్లజేసే కుట్రలన్నింటిని పోడించగలమన్న విశ్వాసంతో కలవని ఆయన పేర్కొన్నారు.

శ్రీ మల్‌హోత్రా మాట్లాడుతూ, 1965 లో కూడా ప్రభుత్వం అప్రమత్తంగానే వున్నదని ప్రజలకు చెప్పారని, కాని ఆనాడు ఎంత గందరగోళమైనదీ ప్రతివారికీ తెలుసునని పాకిస్తాన్ తన విద్రోహచర్యలను ఎన్నడూ ఆపలేదని అన్నారు.

జమ్మూ, కాశ్మీర్‌లో భారత్ వ్యతిరేక పాకిస్తాన్ అనుకూల శక్తులు షేక్ అబ్దుల్లా, మీర్జా అఫ్‌జల్‌బేగ్‌లతో కలసి చురుకుగా పనిచేస్తున్నవని, ఈ శక్తులకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఎట్టి చర్యలు గైకొనదలచినదని ఆయన ప్రశ్నించారు.

శ్రీ చవాన్ సమాధానమిస్తూ గత తొంభై రోజుల్లోను పాక్ దుండగుల పట్ల గట్టిచర్యలు తీసుకోనడం జరిగిందని 1965 లో కూడా ప్రభుత్వం అప్రమత్తంగా ఉన్నందువల్లనే సరిహద్దు చర్యలు గైకొనడం సాధ్యపడినదని గత రెండేళ్లలోనూ అనేక ఆయుధగిడ్డంగులు బయటపడినవని నేరస్తులను నిర్బంధించడం జరిగిందని పేర్కొన్నారు.

శ్రీ బలరాజు మధోక్ (జనసంఘం) మాట్లాడుతూ, శ్రీ చవాన్ చెప్పిన సమాధానమే ప్రభుత్వ ఉదాసీన వైఖరిని సూచిస్తుందని 1965 లో పాకిస్తాన్ నుంచి దాడిరాగల దని అంతకు కొన్ని మాసాల క్రితమే హెచ్చరిక చేయబడిందని, కాని ఆ నాడు ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకోనలేదని, కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ పదిరోజుల క్రితం పూంచ్‌లో మాట్లాడుతూ పాకిస్తాన్ దుండగులకు శిక్షణ గరపుతున్నదని 1965 నాటి సంఘటన పునరావృతం కావచ్చునని హెచ్చరించారని చెప్పారు. ఇతరత్రా అందిన సమాచారం కూడా పై విధంగా సూచిస్తున్నదని మధోక్ తెలిపారు.

1965 లో పాక్ జరిపిన దాడిని బహిరంగంగా సమర్థిస్తున్న షేక్ అబ్దుల్లా కార్యకలాపాలవల్ల పరిస్థితి మరింత అధ్వాన్నమైనదని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో అస్థిరత్వం ఏర్పడిందని అక్కడి ప్రజలలో గల ఈ భావాన్ని పాక్ ఏజంట్లు వినియోగించుకుంటున్నారని, ఈ అస్థిరత్వాన్ని రూపుమాపడానికి రాజ్యాంగంలోని 370వ అధికరణాన్ని తొలగించి అబ్దుల్లాపై ప్రభుత్వం చర్యతీసుకుంటుందా అని శ్రీ బలరాజ మధోక్ ప్రశ్నించారు.

మంత్రిశ్రీ చవాన్ సమాధానమిస్తూ సరిహద్దులలో పాకిస్తాన్ కార్యకలాపాలను గురించి కాశ్మీర్ ముఖ్యమంత్రి హెచ్చరించారని అందువల్ల ప్రభుత్వం అప్రమత్తంగా లేదని చెప్పడానికి ఇది నిదర్శనం కాజాలదని పైగా పాక్ దుండగుల ప్రమాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే తెలుసుకోగలిగినదనడానికి తార్కాణమని ఈ సమాచారమంతా కేంద్ర ప్రభుత్వానికి కూడా పూర్తిగా తెలుసునని చెప్పారు.

షేక్ అబ్దుల్లా వ్యవహారాన్ని మంత్రి ప్రస్తావించి, ఆయన ప్రసంగాలను కార్యకలాపాలను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదనీ త్వరపడి ఎట్టి చర్య గైకొనదలచలేదని చెప్పారు.

రాజ్యాంగంలోని 370 వ అధికరణాన్ని తొలగించినంత మాత్రాన పరిస్థితిలో విప్లవకరమైన మార్పురాగలదని తాను భావించడంలేదని, ప్రభుత్వానికి తెలిసినంతవరకు కాశ్మీర్‌లో అస్థిర పరిస్థితి ఛాయే లేదని, ప్రభుత్వ వైఖరి స్పష్టంగానే కలదని చవాన్ వివరించారు.

శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి (ఇండిపెండెంటు) మాట్లాడుతూ కాశ్మీర్‌లో సాయుధ నిర్బంధం తీసుకురావాలని పాక్ దుండగులు చేస్తున్న ప్రయత్నాలు షేక్ అబ్దుల్లా విడుదలతరువాత మరింత పెరిగినవా అని, పాక్ కార్యకలాపాలను అబ్దుల్లా ప్రత్యక్షంగా కాని లేక పరోక్షంగా కాని ప్రోత్సహిస్తున్నారా అని, సోవియటు ప్రధాని కోసిగిన్ ఇటీవల ఢిల్లీలో కొద్దిసేపు ఆగినప్పుడు కాశ్మీరు సమస్యపై ఏదైనా కొత్త నిలిపాడను చేశారా అని ప్రశ్నించారు.

శ్రీ చవాన్ సమాధానమిస్తూ పాకిస్తాన్‌లో (నివాసమంత్రి, ఎస్. కుందు అందరూ, పి. ఎస్. పి. సభ్యులే) చేదు వాదిస్తూ అదనపు అధికారులు నియమించడం జరగనప్పటికీ, అదనంగా వున్న పని వలన అదనపు ఖర్చు కాగలదని దీనికి సభవారికి ఆర్థిక నివేదిక సమర్పించవలసిందేనని అన్నారు.

సభ్యుల అభ్యంతరాలను సభాపతి శ్రీ సంజీవ రెడ్డి లోనికివస్తూ అదనపు ఖర్చు వుండదని ప్రభుత్వమే చెబుతుండగా, అదనంగా ఖర్చు పెట్టవలసిందిగా ప్రభుత్వాన్ని సభవారు బలవంతం చేయరాదని అన్నారు.

దేశంలోని ఏ ప్రాంతంలోనయినా వ్యవసాయ భూములపై ఎస్టేటు సుంకం చట్టం అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి ఈ బిల్లుద్వారా అధికారం కలుగుతుంది. అంటే ఆయా రాష్ట్ర శాసనసభలు ఈ మేరకు తీర్మానాలు చేసిన తరువాతనే కేంద్రప్రభుత్వం ఒక ప్రత్యేక ప్రకటనద్వారా తర్వాత పై అధికారం స్వీకరించి ఎలిసి వుంటుంది.

అత్యవసర పరిస్థితికాలంలో వ్యవసాయ భూములపై ఎస్టేటు సుంకం సవరణచట్టం అమలు చేయడానికి రాజ్యాంగంలోని 252 అధికరణం క్రింద పార్లమెంటుకు అధికారం యిస్తూ గుజరాత్, మద్రాసు, మహారాష్ట్ర శాసనసభలు ఇదివరకే తీర్మానాలు నమోదించాయి (యు. ఎన్. ఐ.)

వ్యవసాయ భూములకు ఎస్టేట్ డ్యూటీ వర్తింపు

చట్టాన్ని సవరిస్తూ లోక్‌సభలో బిల్లు

న్యూఢిల్లీ, మే 7 వివిధ రాష్ట్రాలలోని వ్యవసాయ భూములకు ఎస్టేటు సుంకం చట్టం వర్తింపజేయటానికై లోక్‌సభలో కేంద్ర ఆర్థిక సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు ఎస్టేటు సుంకం సవరణ చట్టం ప్రతిపాదించారు.

ఈ పనికి అదనంగా అధికారులను నియమించారనీ, అదనపు ఖర్చు నిధీ వుండదని బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ పంత్ స్పష్టంగా హామీ ఇచ్చారు. ఈ కారణం చేత బిల్లుకు ఆర్థిక నివేదికను జత చేయవలసిన అవసరం లేదని కూడా కేంద్ర సహాయమంత్రి అన్నారు.

ఆర్థిక నివేదిక లేదంటూ బిల్లుకు నిన్న అభ్యంతరం తెలిపిన శ్రీయుతులు నాథ్‌పాయ్

సైగాన్‌పై రాకెట్లదాడి

మూడవరోజుగా పోరాటం కొనసాగింపు

సైగాన్, మే 7— వీట్‌కాంగ్ గెరిల్లాలు నేడు సైగాన్ జాతీయ పోలీసు ప్రధాన కార్యాలయంపైనా, ప్రధాన విమానాశ్రయంపైనా, విద్యుత్‌కేంద్రంపైనా రాకెట్లతో దాడులు జరిపారు.

దక్షిణవియత్నాం సైనిక ప్రతినిధి ఈ దాడులను గురించి తెలియజేస్తూ, చాలా తక్కువ నష్టం మాత్రమే జరిగిందన్నారు. విద్యుత్కేంద్రంవద్ద ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారన్నారు.

సైగాన్ ప్రాంతంలో నిన్న భారీగా పోరాటంలో 430మందిగెరిల్లాలు హతమయినట్లు వార్త వచ్చిన దరిమిలా ఈ రాకెట్ల ప్రేలుళ్ళు సంభవించాయి. గత రెండు రోజుల పోరాటంలో 17 మంది అమెరికన్ సైనికులు మరణించారనికూడా అమెరికా సైనిక ప్రతినిధి వెల్లడించారు. అమెరికా సైన్యాధికారి జనరల్ వెస్ట్‌మోర్‌లాండ్ ప్రధాన కార్యాలయమైన సైగాన్ ప్రధాన విమానాశ్రయంపైకికూడా గెరిల్లాలు రాకెట్లను ప్రయోగించారు.

పౌర సైనిక విమానాలు రెండింటికి నిలయమైన ఈ విమానాశ్రయాన్ని నిన్ననే విమానాల రాకపోకలకు నిలిపివేశారు.

చోలోన్‌కు పశ్చిమంగా ఒక గస్తీ బృందానికి నాయకత్వంవహిస్తున్న కర్నల్ దాన్‌వాన్ క్యూయా తుపాకీ కాల్పులలో మరణించాడు.

ఏమి జరుగుతున్నదో 'లండన్ టైమ్స్' ద్వారానే ప్రభుత్వానికి తెలిసినదని చెప్పడం నిజంకాదని భారత ప్రభుత్వానికి ఇంతకుముందే తగిన సమాచారం తెలుసునని చెప్పారు.

జమ్మూ, కాశ్మీర్‌లో విద్రోహ కార్యకలాపాలతో అబ్దుల్లాకు సంబంధం కలదనడానికి తగిన ఆధారాలు లేవని, ఎలాంటి ఆధారాలు లేకుండా ఆయనపై ఆరోపణలు చేయడం సరికాదని దేశీయాంగ మంత్రి పేర్కొన్నారు.

ఢాకావద్ద లాంచి బోల్తా:

67 మంది మృతి

ఢాకా, మే 7 : తూర్పు పాకిస్తాన్‌లో ఢాకాకు సమీపాన మంచి గంజఏద్ది ఒక లాంచి బోల్తాపడగా 67 మంది మరణించారు.

ఈ సంఘటన నిన్న జరిగింది. ఈ లాంచిలో స్త్రీలు, పురుషులు, పిల్లలు మొత్తం 175 మంది ప్రయాణం చేస్తున్నారనీ, ఇది పరలోక లాంచిలో దీకొని తల్లక్రిందులైనదని ప్రకటించబడింది.

హనోయ్ బృందం పారిస్ రాక

శాంతిదూతలు జరిపేందుకై

పారిస్, మే 7: వియత్నాంపై శాంతి చర్చలు జరిపేటందుకుగాను ఉత్తర వియత్నాం నుండి ప్రతినిధివర్గం నేడు వచ్చింది. ఈ ప్రతినిధి వర్గంలోని 23 మంది సభ్యులలో చర్చలు స్త్రీలు వున్నారు.

అమెరికాతో చర్చల విషయంపై తాను ఆశాభావంతో వున్నానని ఈ ప్రతినిధివర్గ నాయకుడు కర్నల్ వోవాన్‌లాన్ చెప్పారు.

న్యూఢిల్లీ, మే 7: రాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ మే 10 నుంచి 13 వరకు యుగోస్లావియాలో పర్యటిస్తారు.

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని డాక్టర్ హుస్సేన్ ఆ దేశం వెళ్లుతున్నారు.

కృష్ణానదీజలాల పంపిణీ వివాదం

త్వరలో ముఖ్యమంత్రుల సమావేశం: నిజలింగప్ప ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 7:

కృష్ణాజలాల తగాదాలో దక్షిణాది ముఖ్యమంత్రుల సమావేశం త్వరలో జరుగగలదనీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికూడా, మహారాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు హాజరుకాగలరనీ, సామరస్యపూర్వకంగా యీ సమస్య పరిష్కారం చేసుకోవటానికి మరొకసారి ప్రయత్నం చేస్తామనీ, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప ఇవేళ సాయంత్రం బేగంపేట విమానాశ్రయంలో, "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి బేగంపేట విమానాశ్రయంలో కాంగ్రెసు అధ్యక్షులు, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పతో కొంతసేపు ముచ్చటించారు. వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, సహకారమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి కూడా ముఖ్యమంత్రితో పాటు శ్రీ నిజలింగప్పను విమానాశ్రయంలో కలుసుకొన్నారు. తాము మే 27 న ముఖ్యమంత్రి పదవిని విరమించేటప్పుడు తమ తర్వాత కాంగ్రెసు పక్ష నాయకుని ఎన్నుకొనేందుకు శాసనసభ కాంగ్రెసు పక్ష సమావేశ తేదీని ఇంకా నిర్ణయించలేదని శ్రీ నిజలింగప్ప అన్నారు. కాని యీ తేదీ 24, 25 తేదీలలో వుండవచ్చునని అభిజ్ఞులంటున్నారు.

శ్రీ నిజలింగప్పతోపాటు హైదరాబాద్‌వరకు మైసూరుమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ కూడా వచ్చారు. శ్రీ నిజలింగప్ప ప్రత్యేకవిమానంలో ఢిల్లీ వెళ్ళారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం ఎమ్. పి. కూడా విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

ఏదో విధంగా కృష్ణాజలాలలో తమకు హక్కుజమహమ్మద్ ఇబ్రహీం పరిష్కారం ప్రకారం వచ్చిన నీటికన్నా హెచ్చు నీటా సంపాదించాలని, మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలు తంటాలు పడుతున్నవి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 61 ఒప్పందం సమగ్రమైనదనీ దాని ప్రకారమే వ్యవహారం జరగాలనీ అంటూంది. గోదావరీ జలాలను కృష్ణలోకిమళ్ళించి, కృష్ణ నీటిని ఎగువ భాగంలో ఇప్పటికన్న హెచ్చు వాడుకోవాలని మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు యత్నిస్తున్నవి. అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఏదో తైనా సంఘటన జరిగితే తప్ప సమాధాన సంభాషణలు ఫలించే ఆశ లేదు. ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం న్యాయమూర్తి నిర్ణయసంధానికి పరచటం తప్ప గత్యంతరం వున్నట్లు తోచదు.

ముఖ్యమంత్రి 14న ఢిల్లీ నియమం

హైదరాబాద్, మే 7: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మే 14 వ తేదీన విమానంలో ఢిల్లీ వెడతారు. జాలియాభిప్రాయ మండలి సమావేశంలో పాల్గొంటారు. మే 20 వ తేదీకి తిరిగి హైదరాబాద్‌కు వస్తారు. వారు ఉదకమండలం ప్రయోజనంరద్దు చేసుకున్నారు.

భారత హెలికాప్టర్లను శత్రు ఆస్తిగా ప్రకటన

పాకిస్తాన్ చర్య: దినేష్ ధృవీకరణ: లోక్‌సభలో సభ్యుల ఆగ్రహం

న్యూఢిల్లీ, మే 7:

పశ్చిమ పాకిస్తాన్‌లో భారతీయుల యాజమాన్యంగల కొన్ని హెలికాప్టర్లను "శత్రువుల ఆస్తి"గా పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించినట్లు లోక్ సభలో నేడు కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ ధృవపరిచారు.

పాకిస్తాన్ గైకొన్న చర్యపై సభ్యులు వేసిన పలు ప్రశ్నలకు శ్రీ దినేష్‌సింగ్ సమాధానం చెబుతూ పాకిస్తాన్‌కు తీవ్ర నిరసన తెలుపటం జరిగినట్లు పేర్కొన్నారు.

"కుక్క కాటుకు చెప్పు"గా ప్రతి చర్య తీసుకోవాలన్న వాదనతో శ్రీ దినేష్‌సింగ్ అంగీకరించలేదు. భారతదేశం అనుసరిస్తున్న విధానం ఎంతో పటిష్టంగా వున్నదని ఆయన చెప్పారు.

భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న పాకిస్తాన్ ఆస్తి విలువ 27.15 కోట్ల రూపాయలులని శ్రీ దినేష్‌సింగ్ పేర్కొన్నారు. భారత్—పాక్ పోరాటంలో పాకిస్తాన్ స్వాధీనం చేసుకున్న ఆస్తుల జాబితా ఇంకా పూర్తిగా తయారు కాలేదనీ, ఉన్నంతవరకు ఆ జాబితాలో 22 కోట్ల రూపాయల ఆస్తి కలదనీ మంత్రి తెలిపారు.

యు. ఎన్. ఐ. వార్తా సంస్థ ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నది: పశ్చిమ పాకిస్తాన్‌ల ని 5 భారతీయ హెలికాప్టర్ల వాటాలను పాకిస్తాన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే భారత ప్రభుత్వం ఎలా చూస్తూ వూరుకున్నదని అనేక మంది సభ్యులు శ్రీ దినేష్‌సింగ్‌ను కోపోద్రేకంతో ప్రశ్నించారు.

భారతీయ ఆస్తులను పాకిస్తాన్ స్వాధీనం చేసుకుని, వాటిని బదలాయించటం పై భారత ప్రభుత్వం తీవ్ర నిరసన తెలిపిందనీ, వీటికి నష్ట పరిహారం కోరే హక్కు పొందివున్నట్లు స్పష్టం చేసిందనీ కేంద్ర వాణిజ్య మంత్రి పేర్కొన్నారు.

భారతీయ హెలికాప్టర్లను శత్రు ఆస్తిగా ప్రకటించి, వాటాలను స్వాధీనం చేసుకుని వాటిని పాకిస్తాన్ అంతర్జాతీయ విమానసంస్థకు పాక్ ప్రభుత్వం విక్రయించినట్లు ఆ దేశం పత్రికలు ప్రకటించినట్లు, గూడా మంత్రి పేర్కొన్నారు.

భారత దేశంలోని పాకిస్తాన్ ఆస్తులను గూడా శత్రు ఆస్తిగా ప్రకటించినట్లు మంత్రి పేర్కొన్నారు.

ఇరు దేశాలు స్వాధీనం చేసుకున్న ఆస్తుల విషయమై చర్చించాలని పాకిస్తాన్‌కు తాము అనేక ప్రతిపాదనలు చేసినప్పటికీ పాకిస్తాన్ వద్దనుండి జవాబులేదని కేంద్రమంత్రి అన్నారు.

కంచికచర్ల హత్య కేసు: 9న మేజిస్ట్రేటు నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గన్నవరం, మే 7: కంచికచర్లలో హరిజన యువకుని నడివంగా దహనం చేశారనే నేరాన్నివిచారిస్తున్నమొదటితరగతిజ్యుడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ ఎస్. వి. సుబ్బయ్యశాస్త్రి యీ రోజు ప్రాసిక్యూషన్ తరపున ముద్దాయిల తరపున జరిగిన వాదప్రతివాదనలను విని తమ నిర్ణయం ప్రకటించటానికి 9 వ తేదీకి వాయిదా వేశారు. ప్రాసిక్యూషన్ తరపున వాదించిన పి. పి. పి. (గ్రేడు 1) శ్రీ కె. వి. రామయ్య ముద్దాయిలందరిపైన నేరం చేసినట్లు బలమైన సాక్ష్యం కనిపిస్తున్నదని అందువల్ల చార్జిషీటులో పేర్కొన్న అన్ని చార్జీలపైన ముద్దాయిలు 7 గురిని కమిట్ చేయవలసిందిగా వాదించారు.

మొదటి ఇద్దరు ముద్దాయిల తరపు వాదన చేసిన శ్రీ వి. రామయ్య, 3 వ ముద్దాయి తరపు వాదన చేసిన శ్రీ ఎస్. వి. సుబ్బనాథరావు. 4, 5, 6, 7 ముద్దాయిల తరపు వాదించిన శ్రీ దిట్టకవి సత్యనారాయణ తమ వాదనలలో ముద్దాయిలపై నేరాన్నిమోపిన క్యూషన్ తరపున ఏమాత్రం బలమైన చేయలేక పోయారనీ దాట్యుమెంట్లు పరస్పర విరుద్ధంగా వున్నాయని దర్యాప్తు సక్రమంగా జరగలేదని యీ కేసు విషయంలో యింత బ్రహ్మాండమయిన ప్రచారం జరిగివుండక పోతే యీ కేసును కమిటల్‌లోనే కొట్టివేయాల్సిన కేసు అని వాదించారు.

అంతకు ముందు ఎనిమిదిన్నర కోటేశ్వరరావు నేలు ముద్రలు కంచికచర్ల పోలీసువద్ద వేసిన నేలుముద్రకు, నందిగామ సబ్ రిజిస్ట్రేలువద్ద వేసిన నేలు ముద్రకు పరస్పర విరుద్ధంగా వున్నాయని వాటిని పోలోగ్రాఫు తీసుకోవాలని కోర్టు వారు ఆదేశించాలని 1, 2 ముద్దాయిల తరపు దాఖలు చేయబడిన పిటిషన్‌ను ప్రాసిక్యూషన్ తరపు కౌంటర్ దాఖలు చేయబడింది. అందులో ముద్దాయిల అనుమానానికి ఏ మాత్రం ఆస్కారం లేదనీ, పోలీసు వారి నెలో ఎందిగాను మేజిస్ట్రేటుకు అందటానికి ఆలస్యం జరగటానికి మధ్య సెలవులు రావటమే కారణం అనీ అయినా నేలు ముద్రల పోలో తీసుకోవాలంటే కోర్టువారి ఆదేశంలో కోర్టువారి పర్యవేక్షణ క్రింద తీయించుకోవాలనే అనుకు అధ్యంతరం లేదని పేర్కొన్నారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 7 :

నేటి అత్యధిక ఉష్ణోగ్రత 113 డిగ్రీలు (వారన్ హీట్) ఉన్నది.







"ఉన్నదానితో తృప్తిపడటం మంచిది, లేనిదానికోసం ఆశపడితే ఎన్నో అనర్థాలకు దారి తీస్తుంది" అనే సూత్రాన్ని రుజువు పరిచే-హాస్యరస ప్రధాన చిత్రం .....

.....నేడే చూడండి...

ట్రాన్సిస్టర్లు

వెలకు రు. 10 • వాయిదాల పద్ధతిన జపాన్ మోడల్ ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టరు పొందండి. Prince Traders P. Box 1406, Delhi-6.

హోమియోపతి

ఇంగ్లీషులోనుతెలుగులోను హోమియోపతి వైద్యంపై స్టాండర్డ్ ట్యూషన్ ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషనును సంపాదించు సందర్భములకు ఎంతయిది మిక్కిలి ఉపయోగమైనది నిజ నివరములుగల లెటరు ప్రాస్పెక్టస్‌కొరకు ఈ దినపత్రికకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ
6, స్ట్రాండ్‌రోడ్ ఫీఫ్, మద్రాసు—1.

ఇప్పుడు ఇండియాలోలభిస్తున్నది

మీరు కోరుకొనే "జపాన్" ఆల్‌వరల్డ్, 3 బ్యాండ్, పోర్టబుల్ ట్రాన్సిస్టర్. అందమైన పెట్టెలో అమ్మబడుచున్నది. వెలకు రు. 15 మాత్రమే చెల్లించి పొందుడి. మొత్తం ఖరీదు రు: 305. స్పష్టమైన శబ్దమునకు పూచీ యివ్వబడును.
TOKYO SALES CO PORATION (Branch LN) Hoshiarpur (India)

దక్షిణ రైల్వే
పత్రికా ప్రకటన

తేది 1—5—68న లంబం నుండి మద్రాస్ క్లీన్ స్టేషనుకు వెళ్ళుచుండిన నం. E 26 ఎలెక్ట్రిక్ లోకోయిస్ మద్రాస్ ఎగ్మూరు స్టేషన్‌వద్ద ఎ. సి. ఇంజను మరియు వాన్‌తో గుద్దుకొన్నందువల్ల జరిగిన ప్రమాదమునకు వివరణ తేది 7 మంగళవారం ఉ॥ 11 గంటలకు శ్రీ హెచ్. ఎస్. హార్న్, ఆడిషనల్ కమిషనరు ఆఫ్ రైల్వే సేఫ్టీ/బెంగుళూరువారిచే జరుపబడును. ఈ వివరణ 7—5—1968 తేదీ ఉదయం 11 గంటలకు ప్రారంభింపబడును. ఈ ప్రమాదమునకు సంబంధించిన వివరములు మరియు ప్రమాద విషయములు తెలిసియున్న వ్యక్తులు లేక సాక్ష్యము యివ్వగోరు వ్యక్తులు డివిజనల్ సూపరింటెండెంట్/మద్రాస్-3 వారి ఆఫీసునందు తేది 7—5—68 ఉదయము 11 గంటలకు హాజరై సాక్ష్యము యివ్వవచ్చును. లేక ఆడిషనల్ కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ/బెంగుళూరు—9 వారికి వ్రాయవచ్చును.

మద్రాస్—3.
తేది 3 మే 1968 } జనరల్ మేనేజరు.

టంగుటూరు గ్రామ పంచాయితీ
టెండరు నోటీసు

ఈ దిగువ సుదపరించిన పనులకుగాను గుంటూరుజిల్లా, బంగోలు తాలూకా టంగుటూరు గ్రామపంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే నీలువేసిన టెండర్లు 15—5—68 వ తేదీ సాయంత్రము 3 గంటలవరకు పంచాయితీ ఆఫీసులో తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 3—30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారివద్ద తెలిసికొనవచ్చును

వరుస నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన టెండరు డిపాజిట్టు
(1)	పంచాయితీఆఫీసు బిల్డింగు పెంచుట.	రు. 3700/—	రు. 185—00
(2)	రైల్వే ఫీడరు రోడ్డునకు స్పెషలు రిపేర్లు చేయుట.	రు. 4800/—	రు. 240—00
(3)	పీపీడివారి బజారుకు సైడు కాలువ కట్టుట.	రు. 4500/—	రు. 225—00
(4)	రావూడి వెంకయ్యగారి ఇంటివద్దనుండి రావూరి వెంకయ్యగారి ఇంటివరకు మట్టిరోడ్డు వేయుట.	రు. 2600/—	రు. 130—00
(5)	రావివారి పాలెంలో రేడియోబాము కట్టుట.	రు. 5000/—	రు. 250—00

(సం) యం. డి. బషీర్ అహమద్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టంగుటూరు పంచాయితీ.

కల్యాణదుర్గము గ్రామ పంచాయితీ
(అనంతపురం జిల్లా)
టెండరు నోటీసు

ఈ దిగువ సుదపరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు యీ గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువల్లగాని, వారిచే అధికారయిచబడిన వ్యక్తియొకరిచేగాని 15—5—68 వ తేదీ బుధవారము సాయంకాలము 4 గంటల వరకు ఈ పంచాయితీ రిజిస్టర్డు కంట్రాక్టర్లయిన వ్యక్తులనుండి స్వీకరింపబడును. అర్హమైన టెండర్లు అంగీకరింపబడవు. సవిస్తరమైన వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును. తీసుకొన్న టెండర్లు అదేరోజు సాయంకాలము 4—30 గం.కు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరులోబాటు నిర్ణయించబడిన డిపాజిట్టు ఈ ఆఫీసులో చెల్లించి రశీదును జతపరచవలెను.

వరుస నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	దరావాస్తు మొత్తం
1.	8వ వార్డులో కనకల నిరంజన్ ఇంటివద్దనుండి సెయింట్ రోడ్డు (వాయిబ్బరుస్టాండు) వరకు బండలు వేయుట.	రు. 1400/—	రు. 70/—
2.	11వ వార్డులో రఘుపతి స్కూలు వెనుక భాగమున సందులో బండలు వేయుట.	1400/—	70/—
3.	6వ వార్డులో బాదంపల్లి రంగప్ప ఇంటినుండి పూజారి హనుమప్ప ఇంటివరకు బండలు వేయుట.	1000/—	50/—
4.	6వ వార్డులో విప్ప వెంకటప్ప యింటిముందు రోడ్డు వరకు బండలు వేయుట.	1100/—	55/—
5.	10వ వార్డులో గాధంపల్లి తిమ్మప్ప యింటి వెనుక భాగమున ఇంటిముందు బిల్డముకొండ కరిబసప్ప ఇంటి వరకు బండలు వేయుట.	2000/—	100/—
6.	7వ వార్డులో అలాని తిమ్మప్ప యింటిముందు ఉత్తర దిశ సందువరకు బండలు వేయుట.	900/—	45/—
7.	8వ వార్డులో అప్పాయి నారాయణప్ప యింటివద్ద రోడ్డు రిపేరు	1000/—	50/—
8.	9వ వార్డులో ఆజాద్ రోడ్డులో బండలు వేయుట.	4100/—	205/—
9.	11వ వార్డులో వేదా శేషన్న యింటి వెనుక భాగము సందులు బండలు వేయుట.	1000/—	50/—
10.	ఆఫీసు రాంపౌండులు ఒక ఇనుపగేటు బిగించి వేయుట	—	50/—
11.	సైటు సెయిల్ బండికి ఒక షెడు (ప్రమ్ము కట్టి వేయుటకు	—	50/—

N.B. బండలు 10, 11 లకు ఎస్టిమేటు టెండర్లు యిమ్మబడవు. వివరములు ఆఫీసు పనివేళలందు స్వయముగా కన్పించి తెలుసుకొనవలెను.

(సం) కె. సీనప్ప,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, గ్రామపంచాయితీ, కల్యాణదుర్గము.

EDUCATIONAL

Account Test Andhra Pradesh Questions / Answers & Summaries are available for Subordinate Officers Parts I, II: Executive Officers, P. W. D. Zilla Parishad Tests. Prospectus Free.
Apply Account Test Institute. Madras-8.

కావలెను

'జాపెక్స్' ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను 35% కమిషన్ & టి. ఏ. పద్ధతిపై అమ్ముటకు ఇండియా అంతటా పార్ట్ టైం పూర్తి టైం ఏజెంట్లు కావలెను. శాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి. JAPEX (INDIA) (APM 58), P. B. 1405, Delhi-6.

ఉద్యోగులు కావలెను

ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్ లోను, పైన, తప్పిన 18—35 వయస్సువారు ఏజంట్లుగా రు. 120—140పై స్థానములు, బొబ్బిలి, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, పిఠాపురం, పెద్దాపురం, రాజమండ్రి, అమలాపురాలలో కావాలి. దరఖాస్తు అడ్రస్ వ్రాసిన 15 పైసల కవర్‌చేర్చి వాణిజ్యవిభాగం, గుంటూరు-1 కు 23—5—68న లోగా పోస్టులో పంపి ఫారాలు పొందిన పిమ్మట 7—6—68న లోగా పంపివేయాలి. పిల్లబడేవారికి చార్జీలివ్వబడును.

దక్షిణ రైల్వే

ప్రస్తుతము నం. 156 పాసింజరు బండితో కాట్పాడి జంక్షన్ నుండి సాయంత్రం 17—45 గంటలకు బయలుదేరి గుంతకల్లు, తిరుకోయిలూరు నెమదిగా నడిచి మరలా కరువలుగల ప్రయాణ తేది 15—5—68 తేదీనుండి కాట్పాడి జంక్షన్‌లో సాయంత్రం 16గంటలకు 1148 పాసింజరుతో బయలుదేరి గుంతకల్లు జంక్షన్‌కు నడుపనగు ఉద్దేశము 8 గంటలకు చేరుకొనును.

మద్రాస్ } డివి. ఆపరేటింగ్
తేది 2-5-68 } సూపరింటెండెంటు.

కావలెను

బట్టల రవాణాకు కమిటీ హైస్కూలు, అనూరాబాద్ (సికా) సికింద్రాబాద్, నల్గొండ జిల్లా, తాలూకా, గుంటూరుజిల్లా, ఉండు పనిచేయుటకు—

1. సైన్సు టీచరు. (బి.యస్‌సి.బి.ఎడ్)—1.
2. టెక్నికలు.ఇన్(బి.యస్‌సి.లేక బి.ఎ.బి.ఎడ్)2.
3. తెలుగు పండిట్—(గ్రేడ్—I —1.
4. తెలుగు పండిట్—(గ్రేడ్—II —1.
5. డ్రాయింగ్‌మాస్టరు:(హైయ్యర్ టి.టి.సి)1
6. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచరు — 1 (హయ్యర్ టి. టి. సి)

దరఖాస్తులను కరస్పాండెంటు గారికి తేది 31—5—68రోగా పంపుటకా సరిలును గుంటూరు డి. ఇ. ఓ. గారికి సలహపరచెను.

కరస్పాండెంటు.



ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4వ ఫ్లోర్, దిన్‌షావాచా రోడ్, బొంబాయి-1.
సుచాస్ / పోర్టు బ్లయర్
t.s.s. స్టేట్ ఆఫ్ బాంబే
పై నౌక మద్రాసునుండి పోర్టుబ్లయర్‌కు 10-5-1968న తేది మ॥ 12 గంటలకు బయలుదేరును.
నౌక రేవు వదులుటకు 24 గంటలు ముందుగా ప్రయాణీకులు తమ టిక్కెట్లు తీసుకోవలెను. 8-5-68 మ॥ 12 గంటలలోగా రవాణారు సరుకులు చేకరింపవలెను. ఆలస్యరాక రవాణారు సరుకులు అంగీకరింపబడవు. ఇతర వివరములకు సంప్రదించండి.
ఏజంట్లు:
టి.సి.వి. షేక్ మహమ్మదు రావర్‌సన్, 41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 25756 తంతి: 'SHIPINDIA' (5 Lines)

కావలెను

శ్రీ రమణ, సీనియర్ హైస్కూలు అమరావతి (గుంటూరు జిల్లా) ఈ దిగువ తెలిపిన ఉద్యోగములకు గమర్చుటకు వారిస్కూలు పీఠం పని చేయుటకు అర్హులగు నారినుండి దరఖాస్తులు కోరబడ్డవి. ప్రస్తుత ఖాళీలు తేది నుండి 15రోజులు లోగా భర్తీచేయబడును. ఈ దిగువ అర్హతయు వేతనములు. గమర్చు పాటు తరువాత పర్మనెంటు దరఖాస్తులు పంపగలవు. దరఖాస్తు నాలేలు సంబంధిత విద్యాశాఖ కాకికి సూచన పంపబడును.

(1) హెడ్మాస్టరు—పోస్టు 1
అర్హతలు: B Sc., B. Ed., పదు సంవత్సరములు బోధించినవారు, కనీసం 5 సంవత్సరములు హెడ్మాస్టరుగాను, ఉండి ధనమునుండి పాఠశాల ఫీలుమీద ఇంటర్ — సెక్సలు—మిడిల్ స్కూలు చేయుచు సమర్థత కలిగియుండవలెను. ఎక్కువ నాల పరిపాలన అనుభవం కలవారు.

(2) తెలుగుపండితులు—గ్రేడు—I—పోస్టు 1
అర్హతలు: యస్. యస్. యల్. సి. లేదా మెట్రిక్ ఇంటర్ పాసైనవారు కనీసం, పండిత (బయటివారు)లో మాత్రమే ప్రథమ పాసైనవారు. 10 సంవత్సరములు సంబంధిత పాఠశాలలో మాత్రమే దరఖాస్తు చేయుచున్నారు. 50 సంవత్సరములు నిండినవారు మరియు అనర్హులు చేయబడుదురు. ఉద్యోగాల నిమిత్తం ఉన్నవారు కూడా పంపగలరు.

(3) డ్రాయింగు టీచరు—పోస్టు 1
అర్హతలు: హయ్యర్ గ్రేడు, డ్రాయింగు Outline Model (బయటివారు) & T. T. C. యు. ఎస్. యల్. సి. ... పాసైనవారు. ... 11 నుండి సాయంత్రము ... జి. రామయ్య, కరస్పాండెంటు.

వధువు కావలెను

ధనవంతుడైన B. A. (30) కి అందమైన వంట వచ్చిన వేద అమ్మాయి కావలెను. వివాహము ప్రత్యేక సూక్ష్మ పద్ధతిన జరుగును. K. S., C/O పోస్టు మాస్టరు, గాంధీనగరం P. O. నెల్లూరు.

చేతి గడియారం

రు. 6/— లు మాత్రమే. సర్వాయుర్వేదం చేతి గడియారం, ఏ యువ్వ గ్యారంటీతో రు.6/—లకే మా షోరూమ్ నుండి పోస్టల్ స్కీము ద్వారా పొందండి. కొద్దిపాటి రు. 1—15 అవుతుంది. మా సర్వీసింగ్ సెంటర్ వ్యాపారాభివృద్ధికై మా స్కీము ప్రవేశపెట్టబడింది. భిన్నంగలవారి దమ్ము పనిచేయబడును.
SWISS WATCH TRADING Co., P.B. 87(A.P.T.) Jullundur City.



చిలంకపురం లిబ్రరి లైబ్రరీ అథారిటీ కార్యాలయ భవనమును ఏప్రిల్ 28న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. చిత్రంలో మధ్యలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ కె. ఎస్. శ్రీనివాసం (కార్యదర్శి), శ్రీ టి. వి. సుబ్బరాజు ఎం. ఎల్. సి. గార్లు కూడా వున్నారు.

నిర్మాణంలో వున్న భారీ ప్రాజెక్టులు

నాల్గవ ప్రణాళికలో పూర్తిచేయడమే ప్రభుత్వ విధానం: కె. ఎల్. రావు ప్రకటన

హైదరాబాద్, మే 7:

భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులను సంబంధించినంతవరకు ఇవివరకు చేపట్టినవాటిని పూర్తిచేయడం అనేది నాల్గవ ప్రణాళికలో ప్రముఖ్య వైఖరిగా వుండగలదని నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు రాజ్యసభలో ప్రకటించారు.

కేంద్ర స్థాయిలో వ్యాప్తి నిరోధక దానికి సంబంధించిన ఖర్చులు ఇవ్వగలిగిన ఇరిగేషన్ ప్రాజెక్టులను పరిశీలన చేసే అధికారం రాష్ట్రాలకు యిచ్చే సమస్యను మహారాష్ట్ర నుంచి ఎన్నికయిన శ్రీయుతులు వసం. కె. సైకంపాయస్, బి. డి. గోవిందరాగడే, ఎ. బి. కులకర్ణి ప్రస్తావించారు. దానికి డాక్టర్‌రావు మాట్లాడుతూ ప్రస్తుతం సంబంధంతో ఈ వ్యవహారాన్ని గురించి చర్చించామని అయితే కేవలం రూపాయలకు పరిమితి అని తాము భావిస్తున్నామని అన్నారు.

రూ. అంబదులోపల్లకు మించిన ప్రాజెక్టులను సంబంధిత అంశాల దృష్ట్యా సంబంధిత కేంద్రం పరిశీలించడం అవసరమని ఆయన అన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులు ఆమోదం కలుగడంలో కేంద్రం చేస్తున్న జాప్యం గురించి సభ్యులు అడిగిన మహారాష్ట్రలో భారీ ప్రాజెక్టు పనులు యివ్వడం కేంద్రానికి కష్టమైనదని అని డాక్టర్ రావు అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం 250 కోట్ల రూపాయల ఖర్చుగల సరి క్రొత్త ప్రాజెక్టులను ప్రతిపాదించినదని, కేంద్ర ప్రభుత్వం ఇవివరకే పెద్ద ప్రాజెక్టులను మహారాష్ట్రకు సంజూరు చేసిందని, కేటాయించిన మొత్తం ప్రణాళిక పెట్టుబడితో 20 శాతం ఖర్చుపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

అయితే 20కు పైగా గల మధ్యతరగతి ప్రాజెక్టులను మహారాష్ట్రకు సంజూరు చేయడం జరుగుతుందని ఏటికి 18 కోట్ల రూపాయలు వ్యయంకాగలదని ఆయన తెలిపారు.

భూకమతాలపై సమాచార సేకరణ

21 మంది శాసనసభ్యులతో సంప్రతింపుల సంఘం: బి. బి. రాజు వెల్లడి

హైదరాబాద్, మే 7: రాష్ట్రంలో భూ కమతాలు సంబంధించిన వివరాలను సేకరించే కార్యక్రమం రాష్ట్రప్రభుత్వం త్వరలో చేపట్టగలదని భూమిపై హక్కులకు సంబంధించిన రికార్డులను ప్రస్తుత కాలానికి అనుగుణంగా రూపొందించడం జరగగలదని రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు నేడిక్కడ విలేకరులకు వెల్లడించారు.

ఈ కార్యక్రమం పై రెవిన్యూశాఖకు సలహాలిచ్చేందుకు 21 మంది శాసన సభ్యులతో (శాసన మండలి సభ్యులు సహా) ఒక సంప్రతింపుల కమిటీ ఏర్పాటు చేయబడింది.

జనాభా లెక్కల సేకరణ జరుగుతున్న విధంగానే ప్రతి 10 సంవత్సరాలకొకసారి భూ కమతాలకు సంబంధించిన సమాచారం సేకరించటం జరుగగలదని శ్రీ వి. బి. రాజు తెలియజేశారు. పట్టాదారులకు పాస్‌బుక్‌లు జారీ చేయాలని ప్రభుత్వం యిదివరకే నిర్ణయించింది. ఈ పాస్‌బుక్స్ లో ముఖ్యమైన వివరాలు వుంటాయి.

సంప్రతింపుల సంఘం ప్రథమ సమావేశం జూన్‌రెండవ వారంలో జరుగుతుందని ఆయన తెలియజేశారు.

—o:o—

దొంగతనంగా వెండి రవాణా

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 7: 1967 సంవత్సరంలో 2.51 కోట్ల రూపాయలవిలువగల వెండి దేశం నుండి దొంగతనంగా గొనిపోవటానికి ప్రయత్నం జరిగినట్లు కేంద్రఆర్థిక సహాయమంత్రి శ్రీ కె.సి. పంత్‌నేడు రాజ్యసభలో చెప్పారు. అయితే కచ్చితంగా ఎంత మొత్తం వెండి దొంగతనంగా గొనిపోబడినదో నిశ్చయంగా తెలియదని ఆయన అన్నారు.

బంగారం వెండి దొంగరవాణాలను అరికట్టటానికి ప్రభుత్వం కఠిన చర్యలను తీసుకుంటున్నట్లు శ్రీ మొరార్జీదేశాయ్ సభవారికి హామీ యిచ్చారు.

రోజుకు 200నుండి 300 లోగ్రాములు ఎరుకు వెండి దొంగరవాణా రుగు తున్నట్లు, మార్కెటువర్గాల ద్వారా తెలుస్తున్నదని శ్రీ బాబూభాయిచావ్ చెబుతూ, దీనిని అరికట్టటానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటున్నదని ప్రశ్నించారు.

ఎంత వరకు వెండి దొంగరవాణా జరుగుతున్నదో తమకు తెలియదని శ్రీ మొరార్జీ చెబుతూ, గోరా సభ్యులు తమకు ఖచ్చితమైన సమాచారం అందితే, అక్రమ రవాణాను అరికట్టడానికి తాము తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

అంతకు ముందు శ్రీ సర్దార్ హుకుం సింగ్ ప్రశ్నకు సమాధానం చెబుతూ 32 కోట్ల రూపాయల "వెండిదారా"ను కొంగ రవాణా చేయటం వలన 8000 రూపాయలు లాభం వస్తున్నట్టు ఆయన వేయబడినట్టు అన్నారు.

కొన్ని అరేబియన్ దేశాలకు వెండి దొంగ రవాణా అవుతున్నట్టు ప్రభుత్వానికి తెలుసు అని జోడ శ్రీ పంత్ అన్నారు.

మాజీ కాంగ్రెస్ వాదుల సమైక్యం

సిజార్ లోక్ లాంగ్రికిదళ్ ఏర్పాటు

హిస్సార్, మే 7: హరియాణాలో రెబెలుగుపట్టిన కాంగ్రెసువాదులందరు ఒక చోట సమైక్య మాజీ కాంగ్రెసువాదులందరు ఒకటిగా కలిసి తమకొక పార్టీ పేరు లోక్ లాంగ్రికిదళ్ అని పేరుపెట్టుకొంటోంది.

నైఋతి ఆఫ్రికా సమస్య:

'దక్షిణాఫ్రికాపై గట్టి చర్యలు గైకొనాలి

సమితిలో రష్యా, గినీల విజ్ఞప్తి

న్యూయార్క్, మే 7: నైఋతి ఆఫ్రికాలో నెలకొనియున్న పరిస్థితిపై మరింత చర్చజరుపడానికి సమితి సర్వప్రతినిధిబృంద సమావేశమైంది. గినీ ప్రతినిధి అన్‌కర్ సురాఫ్ చొరవతో ప్రారంభిస్తూ, దక్షిణాఫ్రికా, పోర్చుగీలలోగల 'సయా నాజీలకు సమితి లొంగిపోవాలని ప్రపంచానికి బహిరంగ చేయవలసిందిగా కోరారు.

దక్షిణాఫ్రికా జాతివివక్షత సూత్రాలపై ఆధారపడి వున్నదనీ అది రాగితంపుల మార్గదర్శనని, నైఋతి ఆఫ్రికాపై దక్షిణాఫ్రికా సార్వభౌమాధికారాన్ని తొలగించిన తీర్మానాన్ని సమితిభద్రతామండలి పరిశీలించవలసి వుందనీ అన్నారు. ఆఫ్రికా ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని పొందేదాకా ఆయుధాలు వదలరని, ఆయుధాలు వదలడమనేది ఆలోచించరాదని అన్నారు.

సోవియట్ ప్రతినిధి బోరిస్ సూలక్ మాట్లాడుతూ, దక్షిణాఫ్రికాను సమితి ఖండించాలని, అన్గోలాలో కొనసాగుతున్న సియాబ్రాస్ యుద్ధాన్ని, నైఋతి ఆఫ్రికాలో నెలకొనియున్న పరిస్థితిలో సత్వరమేనని ఈ రెండింటిని మంత్రులు చర్చలు కొనసాగుతున్నవని, అలాగే, ప్రజలే, సభ్యులుగల్గిన దక్షిణాఫ్రికా సమాజం కొనసాగుతున్నదని అన్నారు. ఆఫ్రికా ప్రజలకు తమ స్వాతంత్ర్యం కొరకు పోరాడే హక్కు వుంద



— నిజామాబాద్‌లో ఈనెల 3 వ తేదీన బాలభవన్‌కు శ్రీమతి రాఘవమ్మ బహ్మానంద రెడ్డి ప్రారంభోత్సవం చేశారు

3 కొండ జిల్లాలతో ప్రత్యేక రాష్ట్రం

అసా ం పునర్వ్యవస్థీకరణకు కేంద్రంపథకం: మంత్రివర్గం చర్చ

న్యూఢిల్లీ, మే 6:

అస్సాం పునర్వ్యవస్థీకరణ కార్యక్రమంలో ప్రథమ దశగా 'ఖాసీ, జయంతియా, గారో గిరిజన ప్రాంతాలతో స్వయం నిర్ణయాధికార ప్రతిపత్తిగల రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం తన పథకంలో ఉద్దేశిస్తున్నది.

నేడు జరిగిన కేంద్రమంత్రివర్గ సమావేశంలో ఈపథకం చర్చకు వచ్చింది. అయితే అస్సాంకు చెందిన కేంద్రమంత్రి శ్రీ భక్త దేవ్‌తలిబహ్మాన్ విదేశాలలో వున్న కారణంగా సమావేశానికి హాజరు కానందున నిర్ణయం వాయిదా వేయబడింది.

మే 9 వ తేదీన శ్రీ అహ్మద్ ఢిల్లీ తిరిగి వస్తున్నారు. బహుశా పార్లమెంటు వాయిదా పడేలోగా మంత్రివర్గం నిర్ణయం ప్రకటిస్తారు.

ఈ లోగా అస్సాం ముఖ్యమంత్రి శ్రీబాలిహో అభిప్రాయాలను దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ తెలుసుకోవచ్చును. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను కూడా సంప్రదించవచ్చు.

ప్రస్తుత అస్సాం రాష్ట్రం సమగ్రతను కొన్ని రక్షణ చర్యల ద్వారా సరిరక్షించాలని ఈ పునర్వ్యవస్థీకరణ పథకం ఉద్దేశిస్తున్నదని లభిజ్ఞ వర్గాలవారు చెప్పారు. ఉదాహరణకు ఈ పథకం ప్రకారం అస్సాం అంతటికీ ఒక శాసన సభ ఉంటుంది. కమ్యూనికేషన్లు, భారీ పరిశ్రమలు మొదలైన విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అమితమైన అధికారాలుంటాయి. ఖాసీ, జయంతియా, గారో గిరిజన రాష్ట్రానికి రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం యిచ్చే విషయం ముఖ్యమంత్రికి వదలి వేయబడింది.

ఈపథకం ప్రకారంరెండు ప్రాంతాలకు ఒకగవర్నర్, ఒకహైకోర్టు ఉండడం జరుగుతోంది. స్వయంనిర్ణయిక ప్రతిపత్తి గల రాష్ట్రానికి ఒక మండలి, ఒక మంత్రిత్వశాఖ, ఆవసరమైన పరిపాలనా వ్యవస్థ వుంటాయి. శాంతి భద్రతలపై ఈ ప్రభుత్వానికి అదుపు వుంటుంది. అయితే జాతీయ ప్రయోజనాల దృష్ట్యా, అత్యవసర పరిస్థితులలో శాంతి భద్రతల విషయంలో కొన్ని విధులు నిర్వర్తించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం గవర్నర్‌కు సలహా యివ్వవచ్చును.

మిజో జిల్లాలో పరిస్థితి దృష్ట్యా, ఆ జిల్లా విషయంలో కొత్త ఏర్పాటేదీ ఉద్దేశింపబడలేదని చెప్పబడుతున్నది.

అర్జెంటీనా నూనె వాహకనౌక దగ్ధం

బ్యూనోస్ ఐర్స్, మే 6: అర్జెంటీనాచమురు వాహకనౌక యొక్కడకు సుమారు 45 మైళ్ళ అగ్నేయంగా వున్న ఎన్సెనడా రేవు వద్ద పేలిపోయింది. ఈ పేలుడు కారణంగా సరోక్ రెండుచమురు వాహక నౌకలు అగ్ని జ్వాలోన్ముఖమైనాయి.

ఈ దుస్సంఘటనలో అయిదుగురు సిబ్బంది మరణించి వుంటారని మిగతావారు కనిపించడం లేదని తొలి వార్తలు తెలుపుతున్నాయి.

రేవుకు సమీపాన వున్న అర్జెంటీనా నౌకాశాల కర్మాగారాలకు కూడా నిప్పంటుకొన్నది.

—o:o—

12 ఏళ్ళ బాలుని సజీవ దహనం

విజయవాడ మే 6: ఇక్కడకు సుమారు 20 మైళ్ళ దూరంలోని తొలుకోడు గ్రామంలో ఈ నేల అగ్నిప్రమాదం సంభవించి 12 ఏళ్ల వయస్సు కల బాలుడు దుర్మరణంపాలయ్యాడు. మరో ముగ్గురికి కాలిదెబ్బలు కాలింది.

సుమారు 100 పూరిళ్ళు దగ్ధమయ్యాయి.

బలవంతంగా యు. పి. కాలువ హెడ్‌వర్క్స్ స్వాధీనం

హర్యానా చర్య

లక్నో, మే 6: గోరేగావ్ కెనాల్ హెడ్‌వర్క్స్‌ను హర్యానా ప్రభుత్వం నిన్న ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఇంజనీర్లనుంచి బలవంతంగా స్వాధీనపరుచుకొన్నదని, నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దీనిపై కేంద్రానికి, హర్యానా ప్రభుత్వానికి తీవ్ర నిరసన తెలుపుతూ లేఖలు పంపింది.

ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం ప్రకారం ఉత్తరప్రదేశ్ హర్యానాకు కాలువ జలాల్లో యివ్వవలసిన వాటాను సరఫరా చేస్తున్నది.

కాలువను బలవంతంగా ఆక్రమించుకున్న వెంటనే హర్యానా ఇంజనీర్లు, తమ రాష్ట్రంలోని రెండు పిల్ల కాలువలకు నీరు సరఫరా చేయడానికి గాను అగ్రా కాలువ తూర్పుగట్టు ద్రద్దలు కొట్టడం ప్రారంభించారని తెలియవచ్చింది.

నారాయణాచార్యులు మృతి

గుంటూరు, మే 6: ప్రముఖవైణికులు, బహుగ్రంథకర్త శ్రీ టి. ఎన్. సి. వి. నారాయణాచార్యులు నేటిఉదయం యిక్కడ తమ స్వగృహంలో హృద్రోగంతో హఠాత్తుగా పరమ పదించారు.

శ్రీ నారాయణాచార్యులు వీణాచార్యులు అనే మన్నారిక నామంతో సంగీతరంగంలో వినుతికెక్కారు. ఆయన అనేక కచేరీలుచేసి ప్రముఖ సంగీత విద్వాంసులు మెగస్‌వరదాచారి వంటి వారి మన్ననలు పొందారు.

వీరు సంగీత శాస్త్రం గురించి అనేక గ్రంథాలురచించారు. అందుశతాంగ రత్నమాలిక పండితుల ప్రశంసలు అందుకున్నది. మద్రాసు సంగీత అకాడమీ నివుణుల సంఘంలో శ్రీ ఆచార్యులువారు 25 ఏళ్ళు సభ్యులుగా వున్నారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్తు బోర్డ్ ఆఫ్‌స్టడీస్ సభ్యులుగాను, ఎగ్జామినర్‌గాను వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు గుంటూరులో నడుపుతున్న గురుకులానికి ఆయన పీఠాధిపతిగా వుండేవారు.

సి. ఎస్. ఐ. ఆర్. తీరుతెన్నుల పరిశీలనకు సంఘం

ప్రధాన మంత్రిచే ఏర్పాటు: రాజ్యసభలో విద్యామంత్రి త్రిగుణసేన్ ప్రకటన

న్యూఢిల్లీ మే 6:

వివిధ స్థాయిలలో సిబ్బంది విషయంలో అనుసరించిన విధానాలు సహా విజ్ఞానశాస్త్ర, పారిశ్రామిక పరిశోధనామండలి పనిచేస్తున్న తీరుతెన్నులను కూలంకషంగా సమీక్షించేందుకు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. కె. సర్కార్ అధ్యక్షత్యాన ఒక సంఘాన్ని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నియమించారు.

విజ్ఞానశాస్త్ర పారిశ్రామిక పరిశోధనా మండలిలో నియామకాలకు సంబంధించి అక్రమాలు జరిగిన వంటూ వచ్చిన ఆరోపణలను పరిశీలించడానికి పార్లమెంటరీ సంఘాన్ని ఒకటి నియమించాలని ఇంతకు మునుపు సమావేశంలో సభ్యులు కోరిన మీదట తాము యిచ్చిన హామీని నెరవేర్చుకుంటూ విద్యామంత్రి డా: త్రిగుణసేన్ రాజ్యసభలో ఈ విషయం ప్రకటించారు.

విజ్ఞానశాస్త్ర పారిశ్రామిక పరిశోధనా మండలి అధ్యక్షురాలుగా ప్రధానమంత్రి నియమించిన సంఘంలో ఏడుగురు పార్లమెంటు సభ్యులు, నలుగురు శాస్త్రవేత్తలు ఉన్నారు.

విజ్ఞానశాస్త్ర పారిశ్రామిక పరిశోధనా మండలి అధ్వర్యాన జరిగిన పరిశోధనా ఫలితాలకుగాను రాయల్టీల చెల్లింపునకు సంబంధించి ప్రస్తుతం అమలులో వున్న విధానాలు తగినట్లుగా ఉన్నవా లేవాఅన్న విషయం కూడా సంఘం పరిశీలనాంశాలలో ఒకటి.

మండలి నియమ నిబంధనల క్రింద ఇప్పుడు నియమించబడిన సంఘంలో దిగువ సభ్యులు ఉన్నారు. అధ్యక్షుడు: శ్రీ ఎ. కె. సర్కార్, సభ్యులు— శ్రీయుతులు అబ్దుల్ అలీఖాన్, ఎన్. ఎన్. బండారీ, డా: కె. రామయ్య (రాజ్యసభ), పి. వెంకటసుబ్బయ్య. ఎన్. దండేకర్, చంద్రజిత్ యాదవ్, ఇంద్రజిత్‌గుప్తా (లోక్‌సభ), డా: సి. ఆర్. రావు (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టాటిస్టిక్స్, కలకత్తా), ప్రొఫెసర్ ఎం. సి. కె. మీనన్ (డైరెక్టర్ తాతా ఇన్‌స్టిట్యూట్, ఆఫ్‌ఫండమెంటల్ రిసెర్చి, బొంబాయి), డా:: ఎం. ఎస్. స్వామినాథన్(ఇండియన్‌కౌన్సిల్‌ఆఫ్‌అగ్రికల్చరల్ రిసెర్చి),డా: పి.కె.కేల్కర్(డైరెక్టర్‌ఇండియన్ ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ టెక్నాలజీ(కాన్పూర్,)

కాబినెట్ సెక్రటేరియట్ ఆదనపు కార్యదర్శి శ్రీ ఎస్.నాగల్ సభ్యుడుగను, కార్యదర్శిగను పని చేస్తాడు.

ఎం. పి. జనసంఘ మంత్రులరాజీనామా గవర్నర్ ఆమోదం

భోపాల్, మే 6: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్ సలహాపై రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి నేడు ఏడుగురు జనసంఘం మంత్రుల రాజీనామాలను ఆమోదించారు.

సంయుక్త విధాయక్‌దల్ నాయకురాలు రాజమాత విజయరాజేసింధియా, జనసంఘం అధ్యక్షుడు శ్రీ వాజిపాయ్, ఎస్. ఎస్. పి. నాయకులు శ్రీ మధులిమాయే, శ్రీ రాజనారాయణలతో చర్చల అనంతరం ఢిల్లీ నుంచి యిక్కడకు తిరిగి వచ్చిన శ్రీసింధియా అంతకు ముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాజీనామాలు ఆమోదించవలసిందిగా తాము గవర్నర్‌కు సిఫార్సు చేస్తున్నామని తెలిపారు.

రాజీనామాలను ఆమోదించబోమని ఆయన నిన్న ఢిల్లీలో చెప్పివున్నందున యీ ప్రకటన యిక్కడి పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది.

గుడివాడ అర్బన్ బ్యాంకు ఎన్నికలు

గుడివాడ, మే 6: గుడివాడ కోఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు సుముగ్గురు డైరెక్టర్ల ఎన్నిక నిన్న యిక్కడ జరిగింది. శ్రీయుతులు వి. బుర్రి లక్ష్మీనారాయణ, పుష్పల గరసింహం, ఎన్.రామచంద్రరావుడైరెక్టర్లుగాఎన్నికైనారు.

గుడివాడ పురపాలక సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందం, పురపాలక సంఘం సభ్యుడు శ్రీ పట్టా వంగం నాయుడు, శ్రీ ఎన్. శేషగిరిరావు వీరిలో పోటీ చేశారు.

పన్నులకు సంబంధించని ఆదాయం అత్యధికంగా వృద్ధి

1956-'67 మధ్య రాష్ట్ర ఆర్థిక స్థితిపై ప్రణాళికా శాఖ సమీక్షలో వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 6: ప్రణాళికా శాఖ 1956—57 నుంచి 1966—67 వరకు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక విషయాలను గురించి చేసిన క్లుప్త సమీక్ష ప్రకారం వివిధ కార్యకలాపాలకు సంబంధించి రాబడులు, వ్యయం రెండూ బాగా అభివృద్ధి చెందినట్లు విదితం అవుతుంది.

రాష్ట్రంలో రెవిన్యూ ఖాతా క్రింద రాబడులు, 56—57 లో రు. 38.44 కోట్ల నుంచి 66—67 లోరు 177.43 కోట్లు పెరిగినవి. ఈ కాలంలో రాష్ట్రాలకు సంబంధించిన పన్నుల ద్వారా ఆదాయం రు. 23.06 కోట్లనుంచి రు. 75.49 కోట్లకు పెరిగింది.

కేంద్ర పన్నులలో వాటా రు. 5.34 కోట్లనుంచి రు. 26.32 కోట్లకు, పన్నులకు సంబంధించని ఆదాయం రు. 10.04కోట్ల నుంచి రు. 73.62 కోట్లకు అనగా 63.3 శాతం పెరిగింది.

గత పది ఏళ్ళలోను ఆదాయం పెరుగుదల అత్యధికంగా పన్నులకు సంబంధించని రాబడులలో కనిపించింది. తరువాత, కేంద్ర పన్నుల వాటా బాగా పెరిగింది. పన్నులవలన ఆదాయంకంటే పన్నులకు సంబంధించని ఆదాయం ఎక్కువ వేగంతో పెరగడం వలన రాష్ట్రం సొంత ఫండ్ రాబడుల వాటా 56—57 లో 73.9 శాతం నుంచి66—67లో 68.5 శాతానికి తగ్గింది.

కేంద్రపన్నులపై సరాబడులు రాష్ట్ర పన్నుల ఆదాయాలకు పెరుగుదలకంటే పన్నుల రాబడుల వాటాయిత్తరుగుదలలో 56—57లో 18.8నుంచి 27.3 శాతానికి పెరిగింది.

భూమిశిస్తు నుంచి రాబడులు 56—57లో రు. 7.52 కోట్లనుంచి, 64—65లో రు. 18.05 కు పెరిగింది. అదనపు భూమిశిస్తు విధింపువలన యిది సంభవించింది. కాని 19 6—67 లో యీ భూమిశిస్తు వలన రాబడి రు. 11.18 కోట్లు మాత్రమే అయింది. అదనపు శిస్తు చెల్లింపు తీర్పువలన, వరాభావ పరిస్థితుల వలన యీ విధంగా తగ్గుదల సంభవించింది. 1965—66 లో కూడా, భూమిశిస్తు రాబడి రు. 14.12 కోట్లు మాత్రమే చేయగలిగింది. ఆ సంవత్సరం అనావృష్టి వలన ఆ విధంగా జరిగింది. అనావృష్టి కారణంగా రెమిషన్‌లు ఇవ్వటం, సహాయాలు నిర్బంధం జరిగింది. భూమిశిస్తు రాబడులు, రాష్ట్రంలో పన్నుల రాబడులలో 56—57 లో 32.6 శాతం, 64-65 లో 26.9 శాతం, 66--67 లో 14.8 శాతం వున్నవి.

సమీక్షా కాలంలోని 11 సంవత్సరాలలోను నాలుగు సంవత్సరాలలో మొత్తంమీద మిగులు కనబడింది. నాలుగు సంవత్సరాలు మొత్తంమీద రు. 2 కోట్లకు తక్కువగా లోటు ఏర్పడినది.

క్యాపిటల్ ఈ ఒక సంవత్సరంలోనేయిన రెవిన్యూ ఖాతాలోగాని, పెట్టుబడి ఖాతాలోగాని లోటు వున్నప్పటికీ మొత్తం మీద అన్ని సంవత్సరాల్లోను బడ్జెటు పరిస్థితి సంతృప్తికరంగానే వుంటున్నట్లు తెలుస్తుంది. మొత్తంమీద లోటు రు.1.84 కోట్లుగావున్న 1964—65 లో పరిస్థితి యిదే విధంగా వున్నదని నిశ్చయంగా చెప్పవచ్చును.

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ

వివిధ పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు

న్యూఢిల్లీ, మే 6: పార్లమెంటు కాంగ్రెసు పార్టీలో రెండు ఉపనాయకుల పదవులకు ఉభయ సభలనుంచి ముగ్గురు అభ్యర్థులు చొప్పున మొత్తం ఆరుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎన్నికలు మే 20 వ తేదీన జరుగుతాయి.

పోటీ చేస్తున్న అభ్యర్థులు: శ్రీయుతులు కె. హనుమంతయ్య, ఎం. తిరుమలరావు డి. సి. శర్మ (లోక్‌సభ ఎస్. ఎస్. మిశ్రా, ఎం. పి. భార్గవా, అబ్దుల్ అలీఖాన్ (రాజ్యసభ)

మూడు కార్యదర్శి పదవులకు (లోక్‌సభ నుంచి రెండు, రాజ్యసభనుంచి ఒకటి 14 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరిలో తొమ్మిది మంది లోక్‌సభకు, ఐదుగురు రాజ్యసభకు చెందినవారు.

పోటీ చేస్తున్న అభ్యర్థులు: డా. మహాదేవ ప్రసాద్, శ్రీ బుటాసింగ్, శ్రీ సి. వెంకటసుబ్బయ్య, శ్రీ శివాజీదేశ్‌ముఖ్, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీ బి. శంకరానంద్, శ్రీకాశీనాథ్‌పాండే, శ్రీ టి. ఎస్. హజారికా, శ్రీపన్నాలాల్ బరుపాలు (లోక్‌సభ)

రాజ్యసభనుంచి శ్రీయుతులు ఆర్. పి. సిన్హా, ఆర్. టి. పార్థసారథి, కోలు పున్నయ్య. మహావీర్ ప్రసాద్‌జైన్, మహారిశాంతివిశిష్ట్, కోశాధికారిపదవికి ముగ్గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారి పేర్లు: శ్రీయుతులు బాబూభాయిచినాయ్, ఆర్. పి. ఖయితాన్, శాంతిలాల్ కొఠారీ.

కార్యవర్గంలోని 24 స్థానాలకు (లోక్‌సభ నుంచి 16 స్థానాలు, రాజ్య సభనుంచి 8 స్థానాలు) 56 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

డా. రామ్‌సుభాగ్‌సింగ్, శ్రీ బిభూతిమిశ్రా, శ్రీమతి సుచేతకృపలాని, శ్రీమతి తారకేశ్వరీ సిన్హా, శ్రీ ఎ. కె. సేన్, శ్రీ శివ్‌నారాయణ్, శ్రీమతి రజనీగంధ, శ్రీ టి. ఎస్. విలాస్, శ్రీ వేదప్రకాశబారువా, శ్రీ కాశీనాథ్‌పాండే ప్రభృతులు లోక్‌సభనుంచి, శ్రీ ఆర్. పి. సిన్హా, డా. సి. డి. పాండే, శ్రీ సురేశ్‌దేశాయ్, శ్రీమతి యశోదారెడ్డి, శ్రీ ఎం. ఆర్. శేర్వాసి, శ్రీ ఎ. పి. జైన్ ప్రభృతులు రాజ్యసభనుంచి పోటీ చేస్తున్నారు.

ఉపసంహరణలు మే 9 వ తేదీన జరుగుతాయి.

యియత్నాం శాంతి చర్చలపై జాన్సన్ సమాలోచనలు

వాషింగ్టన్, మే 6: శుక్రవారంనాడు సాన్‌ఎంటోనియో ప్రతినిధులతో ప్రారంభం కానున్న ప్రాథమిక శాంతి సంభాషణల్లో అమెరికా వైఖరిని సమీక్షించేందుకు అధ్యక్షుడు శ్రీ జాన్సన్ నేడు వియత్నాం చర్చల్లో పాల్గొనే అగ్రస్థానాలు సభ్యులను వైట్‌హౌస్‌కు పిలిపించారు.

సైగాన్, దక్షిణ వియత్నాంలోని తటిత్తర పట్టణాన్ని వియత్‌కాంగ్‌లు తాజాగా ప్రారంభించిన దాడులు శాంతి సంప్రదింపులు సంప్రదం రావడానికి తగిన వాతావరణం ఉన్నదన్న హామీని యివ్వడం లేదని అధ్యక్షులు జాన్సన్ భావించినట్లు వైట్‌హౌస్ ప్రతినిధి తెలిపారు.

వియత్నాంవిషయంలో అమెరికాయుద్ధంపై సమీక్షలో అధ్యక్షులు జాన్సన్‌తోపాటు సంధాన రాయబారి శ్రీ అవెరిల్ హారిమన్ కూడా పాల్గొన్నారు.

అమెరికా తరఫున శాంతి చర్చల్లో పాల్గొనేవారు ఎప్పుడు పారిస్ బయలుదేరేదీ వైట్‌హౌస్ ప్రకటించలేదు. సమావేశస్థలం, రవాణా ఏర్పాట్లపై అమెరికా, ఉత్తర వియత్నాం అధికారులు యింకా ప్రాథమిక ప్రభుత్వంతోసమాలోచనలుజరుపుతూనే వుండడం దీనికి కారణం కావచ్చు.

జస్టిస్ రాజ్య సమితిలో అమెరికా రాయబారి కాబోవు శ్రీ జార్జిబాల్, వియత్నాంలో దాయంపై నివేదిక చేసిన వ్యాఖ్యల అధ్యక్షుని అభిప్రాయాలను "సమంజసంగా ప్రతిబింబిస్తున్నవని వైట్‌హౌస్ ప్రతినిధి పేర్కొన్నారు.

తలనొప్పి?

అవేదన్

తీసుకొని చిటికెలో పోగొట్టండి

ఆశ్చర్యకరమైన "ఎపెడ్" కల అవేదన్ తలనొప్పి, జలుబు, ఫ్లూ యితర శరీర నొప్పులను త్వరగా సురక్షితముగా, నిశ్చయముగా నివారణచేస్తుంది.

squibb SARABHAI CHEMICALS

® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కుకు విస్తృతం. దీని లైసెన్సు ఉపయోగదారులు శరాభాయ్ కెమికల్స్ వారివద్ద.

ప్రతి వారము

లండన్‌కు 13 సర్వీసులు న్యూ యార్క్‌కు 7 సర్వీసులు

అన్ని సౌకర్యాలతో కూడి సుఖకరమైన ప్రయాణము

కావాలంటే దారిలో మధ్యప్రాచ్యము మరియు యూరప్‌లో ఎక్కడైనా ప్రయాణమును తాత్కాలికంగా ఆపి మళ్లీ వెళ్లవచ్చును.
లండన్‌కు వున్న సర్వీసులలో రెండు మాస్కో మీదుగా వుంటాయి.

ఎయిర్-ఇండియా

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ బిల్డింగ్, మౌంట్ రోడ్, మద్రాసు 2
టెలిఫోన్ నెం. 86196

సహకారదారు: బి.ఓ.ఎ.సి. మరియు క్యాంటాస్

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. వైశాఖ శు. దశమి 1968 సం. మే 8 బుధవారం బుధ: దశమి: ప. 9.42, పుబ్ర: ప. 1.56, వర్జ్య: రా. 8.44 మొదలు 10.15 వరకు.

1968 సం. మే 9 గురువారం గురు: ఏకాదశి: ఉ. 7.43, ద్వాదశి తె. 5.5 ఉత్తర ప. 12.35, వర్జ్య: రా. 8.17 మొదలు 9.45 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము సమ ధర్మవధముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ కీలకనామ సం. వైశాఖ శు. దశమి బుధవారం

మధ్యప్రదేశ్‌లో ఎస్. వి డి. అవస

—:o:—

మధ్యప్రదేశ్‌లో కూడా సంయుక్త విధాయక్ దళ్‌కు దుర వస్థ పట్టింది. సంయుక్త విధాయక్ దళ్ ఏర్పాటుచేసిన మంత్రి వర్గంలోంచి జనసంఘానికి చెందిన మంత్రులు ఏడుగురు రాజీనామాలను ముఖ్యమంత్రి నలహామీద గవర్నరు ఆమోదించారు. సంయుక్త సోషలిస్టుపార్టీ తాలూకు మంత్రులు కూడా రాజీనామా ఇచ్చినా జనసంఘం సంయుక్త విధాయక్ దళ్‌ను సమర్థిస్తూనే ఉంటుందని అంటున్నారు. అది నిజమే కావచ్చు. ఈ పద్ధతి సంజాబ్‌లో శ్రీ గిల్ మంత్రివర్గం పద్ధతిలో తయారైతోతే అప్పుడు మంత్రి వర్గం ఇతర రకాలైన ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. అటువంటి పరిస్థితి ఏర్పడితే అప్పుడు మధ్యప్రదేశ్ మంత్రి వర్గము, మధ్యప్రదేశ్ రాజకీయాలు గూడా ఇంకా అస్థిమితి మైన స్థితిలో పడిపోతాయి.

విచిత్రం ఏమంటే దేశంలో సంయుక్త విధాయక్ దళ్‌లు అంటూ ఏర్పడి మంత్రివర్గాలను అంటూ ఏర్పాటు చేసిన చోట్లలో అన్నింటిలోనూ ఆ మంత్రివర్గాలు ఏ కారణంచేత నైతేనేమి నానా కష్టాలను ఎదుర్కొనవలసి వస్తున్నవి. అది చివరిదాకా నిలవలేకపోవడం గోచరిస్తున్నది. ఇందుకు కారణాలనుగురించి వివరించడం ఇప్పుడు అవసరం. దేశం అంతకూ ఆ కారణాలు అవగతం అవుతూనే ఉన్నాయి. కాని ఒక్క మాటను మాత్రం ఇప్పట చెప్పకతప్పదు. ఇటువంటి సంయుక్త విధాయక్ దళాలు అమలు పరచవలయు కార్యక్రమాలు నిరతంగా అనుమానాలకు, వ్యాఖ్యానాలకు తావు ఇవ్వని పద్ధతిలో ఏర్పాటు చేసుకోబడటం లేదు. పరిస్థితి అది అయి పోయినప్పుడు ఆ మిశ్రమ వర్గంలో భాగ పక్షాలైన ఏ పక్షానికి ఆ పక్షం తన పద్ధతులో ఆ కార్యక్రమాలను వ్యాఖ్యానం చేస్తూ ముఖ్యమంత్రిపై వత్తిడి తెస్తూ మంత్రివర్గం సడిచే పనిని కష్టంలో తోస్తూ ఉన్నది. ఇందుకు మధ్యప్రదేశ్‌లో బూమిశిస్తు సమస్యను ఒక ఉదాహరణంగా పేర్కొనవచ్చు.

ఇది ఒక్కటే గాక, ఈ సంయుక్త విధాయక్ దళ్‌లో చేరుతున్న పార్టీలు తత్కాల సంబంధమైన ప్రయోజనాలనే గాక దీర్ఘ ప్రయోజనాలను కూడా దృష్టిలో ఉంచుకొని పని చేస్తున్న పద్ధతి గోచరిస్తున్నది. ఈ పద్ధతి ఆ సంయుక్త విధాయక్ దళ్ సంస్థా శ్రేయస్సు దృష్ట్యా గాక, ఏ భాగపక్షం ఆ భాగ పక్షం యోగక్షేమాన్ని చూచుకొంటున్న ధోరణి గూడా వ్యక్తం అవుతున్నది. అంటే ఇప్పుడు సంయుక్త విధాయక్ దళ్ అంటూ ఏర్పడినచోట ప్రయోజన వైరుధ్యం ప్రధానమై పరిణమిస్తున్నది. ఇటువంటి పరిస్థితి సృష్టి లయాల లాగా ఉండి, నానారకాలైన సమస్యలకు దారితీస్తూ ఆ సంయుక్త విధాయక్ దళాల ఏలుబడిని నిష్ప్రయోజనం చేస్తున్నాయి.

పరిస్థితి ఇట్లా ఉంటున్నప్పుడు ఆ సంయుక్త విధాయక్ దళ్ అంటూ ఏర్పడి పరిపాలన సాగిస్తున్న రాష్ట్రాలలో రాజకీయ మైన అస్థిరత ఏర్పడబము, ఉంది.

యక్ దళ్‌లో భాగంగా చేరిన ఏ పార్టీకి ఆ పార్టీ తన కార్యక్రమాలను, సిద్ధాంతాలను అచ్చట అమలు జరిపించాలని చూచినప్పుడు గూడా తగాదాలు తలఎత్తడానికి ఆస్కారాలు ఏర్పడతాయి.

ఏది ఏమైనా, మధ్యప్రదేశ్‌లో సంయుక్త విధాయక్ దళ్ అవస్థల్లో పడిపోయింది. అది ఎంతకాలం నిలుస్తుందో చెప్పలేము. జనసంఘం వారి మంత్రులు మంత్రివర్గంనుంచి రాజీనామా ఇచ్చినా జనసంఘం సంయుక్త విధాయక్ దళ్‌ను సమర్థిస్తూనే ఉంటుందని అంటున్నారు. అది నిజమే కావచ్చు. ఈ పద్ధతి సంజాబ్‌లో శ్రీ గిల్ మంత్రివర్గం పద్ధతిలో తయారైతోతే అప్పుడు మంత్రి వర్గం ఇతర రకాలైన ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. అటువంటి పరిస్థితి ఏర్పడితే అప్పుడు మధ్యప్రదేశ్ మంత్రి వర్గము, మధ్యప్రదేశ్ రాజకీయాలు గూడా ఇంకా అస్థిమితి మైన స్థితిలో పడిపోతాయి.

విచిత్రం ఏమంటే దేశంలో సంయుక్త విధాయక్ దళ్‌లు అంటూ ఏర్పడి మంత్రివర్గాలను అంటూ ఏర్పాటు చేసిన చోట్లలో అన్నింటిలోనూ ఆ మంత్రివర్గాలు ఏ కారణంచేత నైతేనేమి నానా కష్టాలను ఎదుర్కొనవలసి వస్తున్నవి. అది చివరిదాకా నిలవలేకపోవడం గోచరిస్తున్నది. ఇందుకు కారణాలనుగురించి వివరించడం ఇప్పుడు అవసరం. దేశం అంతకూ ఆ కారణాలు అవగతం అవుతూనే ఉన్నాయి. కాని ఒక్క మాటను మాత్రం ఇప్పట చెప్పకతప్పదు. ఇటువంటి సంయుక్త విధాయక్ దళాలు అమలు పరచవలయు కార్యక్రమాలు నిరతంగా అనుమానాలకు, వ్యాఖ్యానాలకు తావు ఇవ్వని పద్ధతిలో ఏర్పాటు చేసుకోబడటం లేదు. పరిస్థితి అది అయిపోయినప్పుడు ఆ మిశ్రమ వర్గంలో భాగ పక్షాలైన ఏ పక్షానికి ఆ పక్షం తన పద్ధతులో ఆ కార్యక్రమాలను వ్యాఖ్యానం చేస్తూ ముఖ్యమంత్రిపై వత్తిడి తెస్తూ మంత్రివర్గం సడిచే పనిని కష్టంలో తోస్తూ ఉన్నది. ఇందుకు మధ్యప్రదేశ్‌లో బూమిశిస్తు సమస్యను ఒక ఉదాహరణంగా పేర్కొనవచ్చు.

ఇది ఒక్కటే గాక, ఈ సంయుక్త విధాయక్ దళ్‌లో చేరుతున్న పార్టీలు తత్కాల సంబంధమైన ప్రయోజనాలనే గాక దీర్ఘ ప్రయోజనాలను కూడా దృష్టిలో ఉంచుకొని పని చేస్తున్న పద్ధతి గోచరిస్తున్నది. ఈ పద్ధతి ఆ సంయుక్త విధాయక్ దళ్ సంస్థా శ్రేయస్సు దృష్ట్యా గాక, ఏ భాగపక్షం ఆ భాగ పక్షం యోగక్షేమాన్ని చూచుకొంటున్న ధోరణి గూడా వ్యక్తం అవుతున్నది. అంటే ఇప్పుడు సంయుక్త విధాయక్ దళ్ అంటూ ఏర్పడినచోట ప్రయోజన వైరుధ్యం ప్రధానమై పరిణమిస్తున్నది. ఇటువంటి పరిస్థితి సృష్టి లయాల లాగా ఉండి, నానారకాలైన సమస్యలకు దారితీస్తూ ఆ సంయుక్త విధాయక్ దళాల ఏలుబడిని నిష్ప్రయోజనం చేస్తున్నాయి.

పరిస్థితి ఇట్లా ఉంటున్నప్పుడు ఆ సంయుక్త విధాయక్ దళ్ అంటూ ఏర్పడి పరిపాలన సాగిస్తున్న రాష్ట్రాలలో రాజకీయ మైన అస్థిరత ఏర్పడబము, ఉంది.

ఆ అస్థిరతే బహు సంకులమైన సమస్యలకు దారితీయడము, చివరకు రాష్ట్ర పరిపాలనను విఘాతం కలవని పరిస్థితి ఏర్పడడమూ సంభవిస్తున్నది. ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో ఈ పరిస్థితి ఎట్లా పరిణమిస్తుందో చెప్పలేము. కాంగ్రెసుతో తాము చలగాటం ఆడటం లేదని ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్ సింగ్ అంటున్నారు. తమ బలాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించడానికి కొంతకాలం క్రిందట రాజనూతివర్గంతో కలసి లోక్ సేవక్ దళ్ ఏర్పాటు చేయడం కూడా సంభవించింది. ఈ దళంలో 90 మంది దాకా శాసనసభ్యులు ఉన్నారు. ఇది జనసంఘం బలంకన్నా పెద్దబలం కావచ్చు గాని, అది ఏ కాకారమైన బలం మాత్రంకాదు. కాబట్టి ఈ బలంతో ఈ పరిస్థితిలో ఇప్పుడు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఏ విధంగా వ్యవహరిస్తారో చూడవలసి ఉంది.

1934—35 వ సంవత్సరంలోనే నేను

"హరిజనులను దూషించలేదు"

ముఖ్యమంత్రికి శ్రీ తిమ్మారెడ్డి లేఖపాఠం

న్యూఢిల్లీ, మే 6 : నిందాపూరితమైన ప్రకటన తాను చేసినట్లు చెప్పడం, ఏ ఒక్కరూ కూడా తన ప్రకటనలోని నిజానిజాలు తెలిసికోకుండా పార్లమెంటులో అది ప్రస్తావనకు రావడం తమను మనస్తాపాన్ని, బాధను కలిగించిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డి మే 3న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

దళితజాతుల—ముఖ్యంగా హరిజనుల—అభివృద్ధికి తాము చేసిన కృషిని యీ లేఖలో శ్రీ తిమ్మారెడ్డి ప్రస్తావించారు.

శ్రీ తిమ్మారెడ్డి వ్రాసిన లేఖ పూర్తిపాటం యిది :

ప్రియమైన బ్రహ్మానందరెడ్డిగారికి—

ఏప్రిల్ 22వ తేదీన పత్రికా ప్రతినిధులతో నేను జరిపిన గోష్ఠిలో ఏమి జరిగిందని నేడు మీరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, యీ క్రింది వివరాలను మీకు తెలియజేయగోరుతున్నాను.

"హరిజనులను తన్నవలసిందే" అని నేను చెప్పినట్లుగా పత్రికలో వార్తవడిందని తెలిసి నేను ఎంతో మనస్తాపాన్ని, బాధను చెందాను.

అలాంటి నిందాపూరితమైన ప్రకటనను నేను చేసినట్లు చెప్పడం, ఏ ఒక్కరూ కూడా నా ఆ ప్రకటనలోని నిజానిజాలుతెలిసికోకుండా పార్లమెంటులో అది ప్రస్తావనకు రావడం నాకు మరింత బాధను, మనస్తాపాన్ని గలిగించింది. పత్రికలో పడినవార్త "యదార్థాన్ని కప్పిపుచ్చేది, అసత్యాన్ని సూచించేది" అని చెప్పడానికి స్పష్టమైన నిదర్శనం అనిమాత్రం నేను చెప్పగలను. ఆ వార్త నా నోటినుకు వచ్చిన వెంటనే దానిని నేను ఖండించాను. నా ఖండనను దేశీయాంగశాఖకు పంపాను. ఆ లేఖ ప్రతిని ఒకదానిని యీ లేఖకు జతపరుస్తున్నాను.

దళితజాతుల—ముఖ్యంగా హరిజనుల—అభివృద్ధి కార్యక్రమాలపట్ల నాకు ఆసక్తి, ఉత్సాహం ఉన్నవని తెలిసిన విషయమే అని చెప్పడానికి నేను సిగ్గుపడడంలేదు. రైతుల, వ్యవసాయకూలీల —హరిజనుల— శ్రేయస్సు కోసం కృషిచేయడం నాకు ఎంతో ఆసక్తికరమైన విషయం. సమాజంలో వీరుభయులకు పరస్పరం అవినాభావ సంబంధం ఉన్నదనీ, వీరి ఇద్దరి ఆసక్తి ఒకేవిధమైనదనీ నా విశ్వాసం.

"నేను విద్యార్థిగా ఉన్నప్పుడు 1934లోనే హరిజనుల, గిరిజనుల విద్యా, సాంఘిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలపాలో నేను ఎంతో ఆసక్తిని తీసుకున్నానని చెప్పడం యిక్కడ అప్రస్తుతం కాదనుకుంటాను. అప్పుడు కళాశాల అధ్యాపకుల, ఇతరుల సహకారంతో హరిజనులకు, గిరిజనులకు విద్యాబోధనకై తరగతుల ఏర్పాటుకు నేను ముందుకు వచ్చాను. ఇప్పటికీ హరిజనుల, గిరిజనుల శ్రేయస్సుపట్ల నాకు అంత ఆసక్తి ఉంది. ఈ విషయాన్ని గురించి తర్వాత ప్రస్తావిస్తాను.

విలేఖరులతో గోష్ఠి

ఏప్రిల్ 22 న నేను పత్రికా విలేఖరులతో జరిపిన గోష్ఠిలో దొంగతనాలను గురించిన ప్రస్తావన యాదృచ్ఛికంగా వచ్చింది. దీనిపై ఇష్టాగోష్ఠి చర్చ జరిగింది. దీనిలో నేను, పత్రికా ప్రతినిధులు స్వేచ్ఛగా మాట్లాడుకున్నాం. ప్రతివారూ తమ అభిప్రాయాలను యాదృచ్ఛికంగాను, సర్వసాధారణంగాను వ్యక్తం చేశారు.

"ఎవరైనా—ఏ కులస్థుడయినా సరే—దొంగతనం చేస్తుండగా పట్టుబడితే, గ్రామాలలో కొన్ని సమయాలలో ఏమి జరిగేదీ నేను ప్రస్తావించాను. ఫలానా కులానికి, లేదా మతానికి చెందిన వాడన్న కారణంపై దొంగపట్ల గ్రామాలలోని ప్రజలు సాధారణంగా దాక్షిణ్యం చూపరు. ముఖ్యంగా ఆర్థిక పరిస్థితుల కారణంగా దొంగతనాలు జరుగుతాయనీ, ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగు చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలనీ నేను అన్నాను. దొంగతనాలు చేసేవారిని ప్రజలే నేరుగా శిక్షించడాన్ని నేను ఎంతమాత్రం సమర్థించలేదు. కాని గ్రామాలలో దొంగతనాలు జరిగినప్పుడు కొన్ని సందర్భాలలో ఏమి జరగుతుందో మాత్రమే నేను చెప్పాను.

హరిజనులను గురించి అవమానకరమైన ఎలాంటి వ్యాఖ్యానాలను చేయడంగాని, హరిజనులు మాత్రమే దొంగలనీ, వారిని తన్నాలనీ అనిగానీ నేను అనలేదు. అసలు నాకు అలాంటి ఉద్దేశమే కలగలేదు. అలాంటి వ్యాఖ్యానం ఏమీ నేను చేయలేదు. పరిస్థితి ఇలా ఉండగా, ఈ గోష్ఠికి హాజరు కాని, 'ప్రేట్రియాట్' విలేఖరి, తన పత్రికలో ప్రచురించిన అసత్యమైన ప్రకటనను నాకు అంటగట్టడం ఆశ్చర్యకరంగాఉంది. పైగా ఈ ఇంటర్వ్యూకు హాజరైన పత్రికా ప్రతినిధులలో ఎవ్వరూ నేను చేసినట్లు చెప్పబడుతున్న ఈ ప్రకటనను ప్రచురించకుండా, హాజరు కాని ప్రేట్రియాట్ విలేఖరి ఒక్కరే అది ప్రచురించడం మరింత ఆశ్చర్యకరం.

"నేను చేయని ఇలాంటి ప్రకటనను ఉద్దేశపూర్వకంగా ప్రచురించారని చెప్పడానికి పైన చెప్పిన విషయాలుచాలు. నా శీలాన్ని కళంకితం చేయడమే దీని ఉద్దేశం అని చెప్పవచ్చు. ఒక్క ప్రేట్రియాట్‌లో మాత్రమే అసత్యము, విద్వేష పూరితము అయిన ఈ రిపోర్టు ప్రచురించబడడం పాని చేయడానికి పుటపెట్టడమే, శ్రీ సీతారాం (ప్రేట్రియాట్ విలేఖరి) కార్యకలాపాలను గాని, స్పీచులను గురించిగాని, నా పట్ల ఆయనకు గల విరోధ భావాన్ని గురించి గాని ఇప్పుడు నేను చెప్పదలచుకోలేదు.

ఇంటర్వ్యూకు హాజరు కానందున, ఆ ప్రకటనను గురించి నన్ను ముందుగా అడిగి, యదార్థం ఏదో ఆ విలేఖరి తెలిసికొని ఉండవలసింది. అది ఆయన ప్రథమ కర్తవ్యం. నన్ను అడిగి తెలిసికొన్న తర్వాత, వార్తను తన పత్రికకు పంపి ఉండాలి. ఏ సమయంలో నయానా నాతో సంప్రదించడానికి అవకాశం ఉన్నదని పత్రికల వారికందరికీ తెలుసు. ఇంటర్వ్యూకు హాజరుకాని ఏ విలేఖరి అయినా అనుసరించే ఈ విధానాన్ని ఈ పత్రిక విలేఖరి అనుసరించలేదు.

"విలేఖరులను.... తన్నాలి" అని నేను అదే సమయంలో చేసినట్లు చెప్పబడే మరో ప్రకటనను కూడా ప్రేట్రియాట్‌పత్రిక ఒక్కటే ప్రచురించింది. ఇది యదార్థానికి వికటమైన అర్థం చెప్పటం తప్ప మరేమీకాదు. నేను ఎప్పుడూ ఆనందిగ్ధంగా చెప్పలేదు. ఇంటర్వ్యూకు హాజరైన పత్రికా విలేఖరులు ఎవ్వరూ నా ప్రకటనకు వేరు అర్థం చెప్పలేదు. అసలు నేను చెప్పినది ఏమంటే—దొంగతనాలు, చెడు ప్రవర్తనలకు సంబంధించిన రిపోర్టులలో కులం, లేదా మతాన్ని పేర్కొనడం గ్రామాలలో ప్రశాంత వాతావరణాన్ని పాడుచేసి, విభిన్న కులస్థుల మధ్యను, విభిన్న మతస్థుల మధ్యను అపోహలు కలుగజేయడానికి తోడపడ్తుందని.

కుల, మత విబేధాలను రెచ్చగొట్టడం, నేరస్థుల విషయంలో వారి కుల, మతాలను పేర్కొనడం ప్రమాదకరమని నా విశ్వాసం. ఇదే విషయాన్ని నేను చెప్పి, కుల, మత విబేధాలను రెచ్చగొట్టే జర్నలిస్టులను ఎంత మాత్రం సహించరాదని అన్నాను.

ఇప్పుడు దేశం అనేక ఆంతరంగిక సమస్యలను—ప్రాంతీయ, భాషా, మత ఉద్రేకాలవల్ల సృష్టించబడిన సమస్యలను—ఎదుర్కొంటున్నదని నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను. వీటికి కుల విబేధాలు జత చేయడం ప్రమాదకరమని నా భావం. నీటి అన్నిటివల్ల కలిగే ఫలితం దేశం చిన్నాభిన్నం కావడమే. ఒక కులానికి రక్షణ ఇస్తూ కొన్ని పత్రికలలో ప్రచురించబడిన ఇటీవలి రిపోర్టుల ధోరణిని నేను ప్రస్తావించినప్పుడు, దేశం ఎదుర్కొంటున్న ప్రమాద పరిస్థితి నా మనస్సులో బాగా ఉంది. ఈ ముప్పు నుంచి జర్నలిస్టులు, రాజకీయ వేత్తలు, ప్రజల రక్షణ కల్పించుకోవాలి.

"జర్నలిస్టులను కించపరచాలన్న ఉద్దేశ్యంతో నేను రిమార్కు చేయలేదు అమాయకులు, మోసానికి లోనై పోయేటువంటి గ్రామస్థులలో ఉద్రేకాలు రెచ్చగొడిలేఖలితాలు చాలా తీవ్రంగా వుంటాయి. అందుచేత గ్రామాలలోని విభిన్న కులస్థుల మత స్థుల మధ్య సమైక్యతా భావాన్ని పెంపొందించాలన్న నా లక్ష్యాన్ని సాధించడంలో జర్నలిస్టులసహకారాన్ని పొందడమే నాటిద్దేశం.

నేను చేసినట్లు పేట్రియాట్‌లో మాత్రమే ప్రచురితమైన ప్రకటనను నేను ఇదివరకే ఖండించాను. ఇతర పత్రికా విలేఖరులలో నేను మాట్లాడిన సమయంలో పేట్రియాట్ పత్రిక హాజరుకాలేదు. అసత్యమైన రిపోర్టును ప్రచురించడంవల్ల రిపోర్టును ప్రచురించడంవల్ల కలిగిన పోనిని గురించి, దష్టాన్ని గురించి ఎవరైనా విస్మర్తపాలంగా (గహించడానికి, ఇంతకన్నా ఎక్కువగా చెప్పవలసిన పనిలేదు.

హరిజనుల, గిరిజనుల సంక్షేమానికి సంబంధించిన నా ఆసక్తిని గురించి ఇప్పుడు వివరిస్తాను. నేను హరిజనులకు చేసిన, ఇప్పటికీ చేస్తున్న "సేవలను" గురించి మామూలు పరిస్థితులలో అయితే ప్రస్తావించే వాడిని కాదు కాని హరిజనులకు వ్యతిరేకంగా నేను చెప్పినట్లు, అసత్యార్థంగా ప్రచురించడంవల్ల ఏర్పడిన పరిస్థితి దృష్ట్యా నేను ఈ సేవలను గురించి వివరించవలసి వస్తుంది.

1934—35 వ సంవత్సరంలోనే నేను ఆర్థిక పరిస్థితిని మెరుగు చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలనీ నేను అన్నాను. దొంగతనాలు చేసేవారిని ప్రజలే నేరుగా శిక్షించడాన్ని నేను ఎంతమాత్రం సమర్థించలేదు. కాని గ్రామాలలో దొంగతనాలు జరిగినప్పుడు కొన్ని సందర్భాలలో ఏమి జరగుతుందో మాత్రమే నేను చెప్పాను.

హరిజనులను గురించి అవమానకరమైన ఎలాంటి వ్యాఖ్యానాలను చేయడంగాని, హరిజనులు మాత్రమే దొంగలనీ, వారిని తన్నాలనీ అనిగానీ నేను అనలేదు. అసలు నాకు అలాంటి ఉద్దేశమే కలగలేదు. అలాంటి వ్యాఖ్యానం ఏమీ నేను చేయలేదు. పరిస్థితి ఇలా ఉండగా, ఈ గోష్ఠికి హాజరు కాని, 'ప్రేట్రియాట్' విలేఖరి, తన పత్రికలో ప్రచురించిన అసత్యమైన ప్రకటనను నాకు అంటగట్టడం ఆశ్చర్యకరంగాఉంది. పైగా ఈ ఇంటర్వ్యూకు హాజరైన పత్రికా ప్రతినిధులలో ఎవ్వరూ నేను చేసినట్లు చెప్పబడుతున్న ఈ ప్రకటనను ప్రచురించకుండా, హాజరు కాని ప్రేట్రియాట్ విలేఖరి ఒక్కరే అది ప్రచురించడం మరింత ఆశ్చర్యకరం.

"నేను చేయని ఇలాంటి ప్రకటనను ఉద్దేశపూర్వకంగా ప్రచురించారని చెప్పడానికి పైన చెప్పిన విషయాలుచాలు. నా శీలాన్ని కళంకితం చేయడమే దీని ఉద్దేశం అని చెప్పవచ్చు. ఒక్క ప్రేట్రియాట్‌లో మాత్రమే అసత్యము, విద్వేష పూరితము అయిన ఈ రిపోర్టు ప్రచురించబడడం పాని చేయడానికి తోడపెట్టడమే, శ్రీ సీతారాం (ప్రేట్రియాట్ విలేఖరి) కార్యకలాపాలను గాని, స్పీచులను గురించిగాని, నా పట్ల ఆయనకు గల విరోధ భావాన్ని గురించి గాని ఇప్పుడు నేను చెప్పదలచుకోలేదు.

ఇంటర్వ్యూకు హాజరు కానందున, ఆ ప్రకటనను గురించి నన్ను ముందుగా అడిగి, యదార్థం ఏదో ఆ విలేఖరి తెలిసికొని ఉండవలసింది. అది ఆయన ప్రథమ కర్తవ్యం. నన్ను అడిగి తెలిసికొన్న తర్వాత, వార్తను తన పత్రికకు పంపి ఉండాలి. ఏ సమయంలో నయానా నాతో సంప్రదించడానికి అవకాశం ఉన్నదని పత్రికల వారికందరికీ తెలుసు. ఇంటర్వ్యూకు హాజరుకాని ఏ విలేఖరి అయినా అనుసరించే ఈ విధానాన్ని ఈ పత్రిక విలేఖరి అనుసరించలేదు.

"విలేఖరులను.... తన్నాలి" అని నేను అదే సమయంలో చేసినట్లు చెప్పబడే మరో ప్రకటనను కూడా ప్రేట్రియాట్‌పత్రిక ఒక్కటే ప్రచురించింది. ఇది యదార్థానికి వికటమైన అర్థం చెప్పటం తప్ప మరేమీకాదు. నేను ఎప్పుడూ ఆనందిగ్ధంగా చెప్పలేదు. ఇంటర్వ్యూకు హాజరైన పత్రికా విలేఖరులు ఎవ్వరూ నా ప్రకటనకు వేరు అర్థం చెప్పలేదు. అసలు నేను చెప్పినది ఏమంటే—దొంగతనాలు, చెడు ప్రవర్తనలకు సంబంధించిన రిపోర్టులలో కులం, లేదా మతాన్ని పేర్కొనడం గ్రామాలలో ప్రశాంత వాతావరణాన్ని పాడుచేసి, విభిన్న కులస్థుల మధ్యను, విభిన్న మతస్థుల మధ్యను అపోహలు కలుగజేయడానికి తోడపడ్తుందని.

కుల, మత విబేధాలను రెచ్చగొట్టడం, నేరస్థుల విషయంలో వారి కుల, మతాలను పేర్కొనడం ప్రమాదకరమని నా విశ్వాసం. ఇదే విషయాన్ని నేను చెప్పి, కుల, మత విబేధాలను రెచ్చగొట్టే జర్నలిస్టులను ఎంత మాత్రం సహించరాదని అన్నాను.

ఇప్పుడు దేశం అనేక ఆంతరంగిక సమస్యలను—ప్రాంతీయ, భాషా, మత ఉద్రేకాలవల్ల సృష్టించబడిన సమస్యలను—ఎదుర్కొంటున్నదని నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను. వీటికి కుల విబేధాలు జత చేయడం ప్రమాదకరమని నా భావం. నీటి అన్నిటివల్ల కలిగే ఫలితం దేశం చిన్నాభిన్నం కావడమే. ఒక కులానికి రక్షణ ఇస్తూ కొన్ని పత్రికలలో ప్రచురించబడిన ఇటీవలి రిపోర్టుల ధోరణిని నేను ప్రస్తావించినప్పుడు, దేశం ఎదుర్కొంటున్న ప్రమాద పరిస్థితి నా మనస్సులో బాగా ఉంది. ఈ ముప్పు నుంచి జర్నలిస్టులు, రాజకీయ వేత్తలు, ప్రజల రక్షణ కల్పించుకోవాలి.

"జర్నలిస్టులను కించపరచాలన్న ఉద్దేశ్యంతో నేను రిమార్కు చేయలేదు అమాయకులు, మోసానికి లోనై పోయేటువంటి గ్రామస్థులలో ఉద్రేకాలు రెచ్చగొడిలేఖలితాలు చాలా తీవ్రంగా వుంటాయి. అందుచేత గ్రామాలలోని విభిన్న కులస్థుల మత స్థుల మధ్య సమైక్యతా భావాన్ని పెంపొందించాలన్న నా లక్ష్యాన్ని సాధించడంలో జర్నలిస్టులసహకారాన్ని పొందడమే నాటిద్దేశం.

నేను చేసినట్లు పేట్రియాట్‌లో మాత్రమే ప్రచురితమైన ప్రకటనను నేను ఇదివరకే ఖండించాను. ఇతర పత్రికా విలేఖరులలో నేను మాట్లాడిన సమయంలో పేట్రియాట్ పత్రిక హాజరుకాలేదు. అసత్యమైన రిపోర్టును ప్రచురించడంవల్ల రిపోర్టును ప్రచురించడంవల్ల కలిగిన పోనిని గురించి, దష్టాన్ని గురించి ఎవరైనా విస్మర్తపాలంగా (గహించడానికి, ఇంతకన్నా ఎక్కువగా చెప్పవలసిన పనిలేదు.

హరిజనుల, గిరిజనుల సంక్షేమానికి సంబంధించిన నా ఆసక్తిని గురించి ఇప్పుడు వివరిస్తాను. నేను హరిజనులకు చేసిన, ఇప్పటికీ చేస్తున్న "సేవలను" గురించి మామూలు పరిస్థితులలో అయితే ప్రస్తావించే వాడిని కాదు కాని హరిజనులకు వ్యతిరేకంగా నేను చెప్పినట్లు, అసత్యార్థంగా ప్రచురించడంవల్ల ఏర్పడిన పరిస్థితి దృష్ట్యా నేను ఈ సేవలను గురించి వివరించవలసి వస్తుంది.

1934—35 వ సంవత్సరంలోనే నేను

ఆర్థిక స్థితిని పటిష్టతకు చర్యలు

రాజ్యసభలో సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 6—రాజ్యసభలో నేడు ఆర్థిక బిల్లుపై జరిగిన అసంపూర్తి చర్చలో బిల్లుపై మిశ్రమ అభిప్రాయం వ్యక్తమైనది.

56 పుటలుగల ఆర్థిక బిలును స్వతంత్ర పక్షం నాయకుడు శ్రీ దయాభాయ్ పటేల్ సమర్థించారు. ఆర్థిక పరిస్థితిని, స్టాక్ మార్కెటును పునరుజ్జీవింప జేయాలని ఆయన కోరారు.

సంపదను దాచినందుకు విధించదలచిన జరిమానాను జనసంఘ సభ్యుడు శ్రీ జగదాంబ ప్రసాద్ యాదవ్, శ్రీ మహేంద్ర కుమార్ మెహతా వ్యతిరేకించారు.

మధ్య తరగతి వారికి అనుకూలంగా వుండే విధంగా ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని 6 వేల రూపాయలకు పెంచవలసిందిగా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పార్థసారథి కోరారు. వ్యవసాయ ధరల నిర్ణాయక సంఘాన్ని రద్దు చేయాలని శ్రీ ఎ. జి. కులకర్ణి కోరారు.

దేశంలో ఇటీవల జరిగిన మత కలహాలపై అఖిలపక్ష విచారణ సంఘాన్ని నియమించాలని ముస్లిం లీగు సభ్యుడు శ్రీ అబ్దుల్లా కోయా కోరారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. సి. చటర్జీ, ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ అబిద్ అలీల మధ్య తీవ్ర వాదోపవాదం జరిగింది. శ్రీ చటర్జీ చేసిన వ్యాఖ్యానంపై తాము ఆయనపై సభా హక్కుల తీర్మానం తేగలమని శ్రీ అబిద్ అలీ ఒక దశలో బెదిరించారు.

సి. ఐ. ఎ. నిధులపై దర్యాప్తు జరపాలని శ్రీ చటర్జీ కోరారు. విదేశీ నిధులన్నింటి వినియోగంపైననూ దర్యాప్తు జరుపాలని శ్రీ అబిద్ కోరుతూ, విదేశీ నిధులవలన కమ్యూనిస్టులే అధికంగా లాభం పొందుతున్నారని పేర్కొన్నారు.

పౌరరక్షణ సంస్థ బిల్లు

లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, మే 7 పౌరరక్షణ సంస్థను శాశ్వత ప్రాతిపదికపై కొనసాగించే బిల్లుపై నిన్న లోక్‌సభలో అసంపూర్తిగా చర్చ జరిగింది. చర్చలో పాల్గొన్న హరిదరూ బిల్లును స్థూలంగా బలపరిచారు.

దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ కె.ఎస్. రామస్వామి భారత రక్షణ చట్టాన్ని వివరిస్తూ 1962 లో చైనా దురాక్రమణ జరిగినప్పుడు ఈ చట్టం క్రిందపౌరక్షణ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు అత్యవసర పరిస్థితిని రద్దుచేయడంతో వచ్చే జాగ్రత్తనుంచి ఈచట్టం అమలులోలేకుండాపోతుందని ఆయన చెప్పారు. అందుచేత పౌరరక్షణ సంస్థను కొనసాగించడానికి చట్టబద్ధమైన ఏర్పాట్లు చేయవలసివుందని ఈ సందర్భంలోనే ఈ బిల్లును తేవడంజరిగిందని ఆయనవివరించారు.

—:o:—

చైనాలో శిక్షణకు పాక్ ఇంజనీర్ల ప్రయాణం

న్యూఢిల్లీ, మే 5: పాకిస్తాన్‌లో తక్ష శిల వద్ద 24 కోట్ల రూపాయల ఖర్చుతో చైనా సహాయంతో నిర్మించబడుతున్న భారీ ఇంజనీరింగ్ పరికరాల ఫ్యాక్టరీలో పని చేయడానికి ముందు 31 మంది పాక్ ఇంజనీర్లు టెక్నీషియన్లు శిక్షణ నిమిత్తం శనివారం నాడు చైనా వెడుతున్నారని పాక్ రేడియో ప్రకటించింది. ఈ ఫ్యాక్టరీ 1970 నాటికి ఉత్పత్తి ప్రారంభించవలసి వున్నది.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన పరికరాలను చైనా సప్లై చేస్తున్నది.

కొందరు విద్యార్థులతో కలిసి, హరిజన,లంబాడీ ప్రాంతాలలో రాత్రి పాటశాలలను నిర్వహించాను. హరిజనుల, లంబాడీల ఆర్థిక, సాంఘికాభివృద్ధికి నిరక్షరాస్యత తీవ్రమైన అవరోధంగా ఉన్నదని తెలియే, ఈ పాటశాలలను ఏర్పాటు చేశాను. మా నిర్యాణ్ దశలో సైతం అస్

దేశోద్ధారకుని దివ్యస్మృతికి శాశ్వతమైన చిహ్నాలు ఏర్పాటు

విశాఖలకు ముఖ్యమంత్రి అభ్యర్థన: రాజధానిలో శతజయంతిసభ వివరాలు

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి హైదరాబాద్, మే 7:

ఆదర్శ మహాపురుషుడు, దేశోద్ధారకుడులయిన శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి దివ్యస్మృతిని చిరస్మరణీయం చేయడానికి శతజయంత్యుత్సవ సంఘంవారు తలపెట్టిన ఉద్యమాన్ని దిగ్విజయం చేయడానికి ఆంధ్ర మహాజనులు ఉదారంగా యీ నిధికి విరాళాలు యిచ్చి తోడ్పడాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న రవీంద్ర భారతిలో యీ ఉత్సవ సందర్భాన జరిగిన సభలో స్వాగతం యిస్తూ ఆంధ్ర మహాజనులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ నాగేశ్వరరావు శత జయంతి ఉత్సవ సభకు అధ్యక్షత వహించిన శ్రీ తెన్నేటి విశ్వనాథం, నాగేశ్వరరావుగారివి త్యాగాన్ని చూస్తే, ఆంధ్రభూత నిజస్వరూపం గోచరిస్తుందని, అట్టి మహనీయుని దివ్యమూర్తి ఆంధ్రజాతి హృదయ పీఠంపై స్థిరంగా నెలసి ఉన్నదని, అట్టి మహనీయుని దివ్యస్మృతిని చిరస్మరణీయం చేయడానికి ఆంధ్రజాతి తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించి ఈ ఉత్సవ సంఘ కార్యక్రమాలకు హృదయపూర్వకంగా తోడ్పడాలని ఉద్బోధించారు.

దేశోద్ధారక శత జయంతి ఉత్సవ సందర్భంలో రవీంద్రభారతి మందిరమంతా, వేదిక ప్రత్యేకంగానూ, రంగురంగుల పుష్పాలతోను, దీపాలతోను మనోజ్ఞంగా అలంకరించారు. దేశోద్ధారకుని నిలువెత్తు చిత్రపటం గులాబి పుష్పమాలికలతో రమణీయంగా అలంకరించి శోభాయమానంగా వేదిక మధ్యలో అలంకరించారు. రవీంద్ర భారతి అంతా కూడా పురప్రముఖులతో అనేకమంది స్త్రీ పురుషులతో ఆ బాల గోపాలంతో కిటకిటలాడింది.

భారతి ఆరాధకులు, వ్యవస్థాపకులు, సంపాదకులు అయిన కళా ప్రపూర్ణ శ్రీ నాగేశ్వరరావు పంతులుగారి శతజయంతి ఉత్సవ సభ షోడశ కళాప్రపూర్ణ అయిన శ్రీ శారదా దేవికి ప్రియమైన షోడశవీణా నాదంతో ప్రారంభం కావడం అందరిచేత ప్రశంసించబడింది. శ్రీ దేవి ఉపాసకులయిన శ్రీ జనగామ ఆంజనేయులు ఈ వీణానాద కచేరికి 16 మందితో కూడిన సుకన్య, సుమంగళి బృందంతో దాదాపు గంటసేపు ఒరిసిన వీణానాద గోష్ఠి సాక్షాత్తు ఆ సరస్వతీ దేవి సాక్షాత్కరించినదా అన్నట్లు సదస్యులు తమ మనసులలో తనువులలో పరమోదకాలు నమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సదస్యులకు స్వాగతం యిస్తూ, స్వరాజ్య సమరంలోను స్వరాష్ట్ర సాధనలోను సాహిత్య సముద్ధరణలోను, భాషా వికాస ఉద్యమంలోను అనేక రంగాలలో బహుముఖంగా ప్రశంసనీయమైన పాత్ర వహించి ఆంధ్రావనికే గాక యావద్భారత జాతికి ఆదర్శయుతమైన జీవితాన్ని గడిపిన నాగేశ్వరరావు పంతులుగారికి జోహార్లు అర్పిస్తూ, యువకులంతా వారి ఆదర్శాన్ని తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని అన్నారు.

జాతిలో ఒక విధమైన చైతన్యమును కలిగించి సేవా భావమును బోధించి ఆంధ్ర దేశం, ఆంధ్రజాతి యావత్తు మనోధైర్యాలను త్యాగ పథానికి సేవాభావమునకు మరల్చిన ఆ దివ్య మనీషికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. నాగేశ్వరరావు పంతులుగారి సేవ పెద్దతరం వారందరికి చక్కగా విదితమేనని, ఆంధ్ర జాతికి అపూర్వమైన సేవ చేసిన ఆ దివ్యపురుషుని స్మృతి చిరస్మరణీయం చేయడానికి ప్రభుత్వం ఒక సంస్థాన్ని వేసిందని అన్నారు. రాజధాని నగరంలో ఒక భవనం, విజయవాడలో ఒక కాంస్య విగ్రహం ప్రతిష్ఠాపన మూడు విశ్వకళా పరిషత్తులలో నతిభావంతులయిన పత్రికా వ్యాసంగ విద్యార్థులకు బంగారు పతకాలు యిచ్చే ఏర్పాటులు చేయడానికి సంఘం నిర్ణయించిందని, వచ్చే యేడాది, వైభవంగా జరిపే యుత్సవాలు జయప్రదం చేసే లోపల ఇందు నిమిత్తం నిధి సేకరణ పూర్తి కావాలని, ఇందులో ప్రజల సహకారం పూర్తిగా లభించగలదని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

శత జయంతి ఉత్సవ సభ సందర్భంలో నాగేశ్వరరావు పంతులుగారి మహార్థతో తపాలా బిళ్లలు అచ్చువేయించనలసిందిగా భారత ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరి ఉన్నదని, అది వారి ఆలోచనలో ఉన్నదని, వచ్చే సంవత్సరంనాటికి ఈ యత్నాలన్నీ సఫలం కాగలవని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

దేశోద్ధారకుడు సాంఘికరంగంలోను, పత్రికారంగంలో సర్వరంగాలలోను బ్రహ్మాండమైన సేవ చేశారని అట్టి మహనీయునికి తగిన స్మారక చిహ్నాన్ని నెలకొల్పాలని ముఖ్యమంత్రి అన్నారు.

పత్రికా నిర్వహణ

సభకు అధ్యక్షత వహించిన శ్రీ తెన్నేటి విశ్వనాథం నాగేశ్వరరావు పంతులుగారుపడినటువంటి సుప్రసిద్ధమైన పునాదులపై ఆంధ్రపత్రిక నవీన వార పత్రిక, భారతి సంస్థలను అప్రతిహతంగా దిన దిన ప్రవర్ధమానంగా చేసి నిర్వహిస్తున్నందులకు సంపాదకులు శ్రీ శివలెంక శంభు ప్రసాద్‌ను నవీన వార పత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణను అభినందించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం తమ ప్రసంగంలో ఇలా చెప్పారు:

ఆంధ్రజాతికి మహోత్కృష్టమైన సేవ చేసిన దేశోద్ధారక విశ్వదాత కళా ప్రపూర్ణ స్వయంకృషివల్ల పైకివచ్చినవాడు. నేనలు పడుతుకొంటూనని పద్ద చేయుచూచినా లేదని అన్నం ఆయన నోటినుంచిరాలేదు. ఆ రుచిగల అన్నం యింతని లెక్కపెట్టుకోలేదు. ఆయన ఆంధ్రావనిలో విద్యావాన్ని వెదచల్లారు. పేరాలు సభుత్వ అవసరంలకు బెదరలేదు.

ఎన్ని తుఫానులు వచ్చినా, కెరటాలు ఉవ్వెత్తుగా సముద్రంలో లేచినా కల్లోలం సముద్రంలో కూడా ముక్కనిబట్టినా వీరు నిరిపట్టించినసరంగు. ఆయన వేసిన పొట్టన పైన పునాదులన్నవనే వారి అల్లుడు శ్రీ శివలెంక శంభుప్రసాద్ ఆంధ్రపత్రిక, భారతి పత్రికలను నిర్వహిస్తూ, దినదిన ప్రవర్ధమానంగా చేయడం ప్రశంసనీయం. వారి అడుగుజాడలలో వారు పయనిస్తారు.

వారిసమసమడు శ్రీ శివలెంకరాధాకృష్ణబాబు అమృతాంజనం, ఆంధ్రపత్రికల నిర్వహణలో వారి తండ్రిగారికి చేదోడువాదోడుగా ఉండి వారి కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింప చేయడానికి కృషిచేస్తూ ఉండడం ప్రశంసనీయం (హర్షధ్వానాలు).

శాంతి స్వభావం

పంతులుగారిలో వున్న ప్రధాన లక్షణం వారిలోఉన్న శాంతస్వభావం, కష్టించి పనిచేసే స్వభావం. మేము జైలులో ఉన్నప్పుడు అంతా పనిచేయాలనేవారు. పనిచేయకుండా భోజనం చేయకూడదనేవారు. కొందరు తినేవారు. ఏ యిద్దరో పని చేసేవారు. (నవ్వు) పంతులుగారు స్ట్రోర్సునుంచి చింతపండువస్తే అదంతా దగ్గరపెట్టుకుని అచ్చమైన చింతపండు,చింతపండులో ఉన్నటువంటిరాళ్ళువిడదీసేవారు! ఉప్పు, ఉప్పులా కనిపించే ఉప్పురాళ్ళు వేరే కుప్పలుగా వేసి విడతీశారు. ఇక జైలు సూపరింటెండెంట్‌గా లూరకపోవ్వన సరకు వారికి చూపి న్యాయమైన సరకు పుదాయునుంచి తెప్పించేలా అనుమతి పొంది కారాగారవాసులందరికీ నుష్టయిన భోజనాలు పెట్టించేందుకు తోడ్పడ్డారు. నిజానా ప్రార్థన లేకుండా భోజనం చేయలేదు. తామేగాక తమలోపాటు 30, 40 మందిని మంత్రపుష్పం ప్రార్థన, ధ్యానములో కలుపుకుని ధర్మయుక్తమైనటువంటి జీవనాన్ని గడిపారు.

అట్టి పరోపకార పారీణత, ధర్మశీలం ఉన్నందువల్లనే వారి శతజయంతి ఉత్సవాలను ప్రభుత్వ ఆధ్వర్యాన మనం యీనాడు ఇక్కడ జరుపుకుంటున్నాము. శతజయంతి ఉత్సవ సంఘంవారు చేసినటువంటి కార్యక్రమాలు జయప్రదం కావడానికి మీరంతా తోడ్పడగలరని ఆశిస్తున్నాను (హర్షధ్వానాలు)

శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నాగేశ్వరరావుగారు, దేశోద్ధారకులేకాదు, జగద్దోద్ధారకులని కీర్తించారు. వారిలా చెప్పారు :

"హరిజనోద్ధరణకు, గాంధిమహాత్మునికంటె పంతులుగారు ముందు పూనుకొని, తమ సొంత పూరిలో హరిజనులకు ఇండ్లు కట్టించి బాపులు త్రవ్వించారు. దేవాలయ ప్రవేశం యిప్పించారు. తనకన్న ముందున్న పంతులుగారిని ఛూచి గాంధిగారు ఆశ్చర్యపడ్డారు. శ్రీ వేముల కూర్మయ్య మొదలగువారు, పంతులుగారు తమ తల్లిపేరిట పెట్టిన శ్యామలాంబా పాఠశాలలో చదివి వారి సహాయ సంపదలతో పైకి వచ్చినవారే. ఆయన హరిజనులకు స్వయంగా మందులిచ్చి, కట్టులు కట్టేవారు. దేశం కోసం, సంస్థకోసం సర్వస్వార్పణం చేయటానికి సదా సిద్ధంగా ఉండినటువంటి త్యాగమూర్తి మంత్రతంత్రాస్త్ర ప్రవీణుడు, సంస్కారవరుడు. నిర్మాణదక్షుడు ఆంధ్రపత్రిక, భారతి, ఉగాది సంచికలద్వారా ఆంధ్రజాతిని నిద్రమేల్కొలిపారు. ఆంధ్రమహాసభ దేశోద్ధారకుడనీ, గాంధిమహాత్ముడు, విశ్వదాత అనీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణుడనీ గౌరవించారు: ఔజవాడలోని ఇప్పటి ఆంధ్రపత్రిక వున్నటువంటి దుర్గావిలాస్, మద్రాసులోని శ్రీబాగ్, ఆంధ్రజాతి అతిథిగృహాలుగా పర్తిల్లినవి. శిబి, కర్ణ, దధీచులను మించిన మహోదారుడు పంతులుగారు. (హర్షధ్వానాలు).

ఈశ్వరుడిచ్చిన సంపదకు మనం ధర్మకర్తలమనే సత్యమును అక్షరాలా ఆచరణలో పెట్టిన ఆదర్శ ధర్మమూర్తి. దానం చేసినవా రెందరివో మనం చూస్తాంకాని, అన్నుచేసి ధర్మం చేసిన వారిని ఎందరిని చూస్తాము ? శ్రీశైలంలో, భద్రాచలంలో సద్యుర్దీపములను వారు పెట్టించారు. వారు వేసిన గట్టి పునాదులపైనే మన రాష్ట్రం ముందుకు పోతున్నందువల్ల ఆంధ్రరాష్ట్రం ప్రథమశ్రేణి రాష్ట్రం అనేటువంటి తేజస్సు నార్జించింది. వారి అడుగుజాడల్లో నడిచే శక్తిసామర్థ్యాలను మనకు పరమేశ్వరుడు ప్రసాదించి దేశభక్తితో, దీక్షతో, ఆంధ్రభాష అభ్యున్నతికి, ఆంధ్ర దేశ శ్రేయస్సును పాటుపడేట్టు ఆశీర్వదింతురుగాక! వారి నామస్మరణంతో వారి గుణగణ కీర్తనంతో ఆ మహనీయుని ఆత్మ మనం విధ్యుక్తధర్మం నిర్వర్తించటానికి తోడ్పడునుగాక.

రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు, ఆంధ్ర జాతి చరిత్రలో, ఆంధ్ర మహాపురుషుల జీవిత సంఘటనలే కలబయి వున్నవనీ, నాగేశ్వరరావు పంతులుగారు, చరిత్ర ప్రసిద్ధులయిన పురుషులనీ జోహారులర్పించారు.

శ్రీ రాజు ఇలా అన్నారు:— "పంతులుగారు సంఘసంస్కర్త. స్వధర్మ అనుష్ఠాత. సంప్రదాయజ్ఞుడు, ముందుచూపు గలిగి బందరుగుబేసేనాటే మహాపురుషుడు కాగలడు. ఎప్పటి పరిస్థితిని అప్పటికే వూహించి అక్కడికక్కడ పరిష్కరించుకోవలసినవాడు మహాపురుషుడవుతాడు. దేశశ్రేయస్సుకోరుకు పాటుపడాలని దీక్ష, పట్టుదల, ఉత్సాహం గలవాడు త్యాగం చేసినవాడే ప్రజల సమస్యలు ప్రశంసలను ఆ కాలంలోకాని, యీ కాలంలో గాని పొందగలడు. సమాజ ఉద్ధరణకు సన్యాసియే అక్కడని మనపూర్వుల భావం. సన్యాసి కానక్కరలేకుండా, సంసారిగనే ఉంటూ, జీవిత సర్వస్వాన్ని సంఘసేవకు అర్పించి ఆంధ్ర జాతి, జీవాన్ని ఇనుమడింప చేసినందువల్లనే నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్రజాతి ఆరాధ్యపురుషుడు ఆదర్శమూర్తి అయినారు. వారి అపురూపార్యగూర్చి, వారి శుభవినిగూర్చి, వారింట్లో పెండ్లిలో పెట్టిన షడ్రసోపేతమయిన విందులగూర్చి, కథలు, గాథలు చెప్పుకొంటూ వుంటారు. ఇతరులవాళ్ళు కూడా ఆయనను శ్లాఘిస్తూ కీర్తిస్తున్నారంటే ఆయనసేవ ఎంత గొప్పదయి వుండాలి".

"పంతులుగారు గొప్ప సంస్థల, వ్యక్తుల నిర్మాత. జాతి, దేశ నిర్మాత. అమృతాంజనాన్ని స్థాపించారు. ఆంధ్రపత్రికకు వ్యవస్థాపకులయ్యారు. నాటికినీ, నేటికినీ ఒక పత్రికను పెట్టి, జయప్రదంగా నిర్వహించిన ఆంధ్రుడు నాగేశ్వరరావు పంతులుగారుతప్ప వేరొకరు లేరంటే ఎంతమాత్రం అతిశయోక్తి

(నుగిలా 2 వ పేజీలో)

ఎస్టేటుసుంకం సవరణబిల్లు ప్రతిపాదనకు అవరోధం

లోక్‌సభలో శ్రీనివాసమిశ్రా తెల్పిన అభ్యంతరం ఫలితం

న్యూఢిల్లీ, మే 6— 1953 ఎస్టేటు సుంకం సవరణ బిల్లును ప్రతిపాదించటానికి సభా నిబంధనావళి దృష్ట్యా వీలులేదంటూ పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ శ్రీనివాస మిశ్రా నేడు లోక్‌సభలో చెప్పిన అభ్యంతరం ఆమోదింపబడటం వలన బిల్లు ప్రతిపాదనకు అవరోధం ఏర్పడింది.

ఈ విధంగా ఒక బిల్లు ప్రతిపాదనకు అవరోధం ఏర్పడటం యిది రెండవసారి. రెండు సార్లు కూడా శ్రీనివాసమిశ్రాయే ఇలా విధమైన అభ్యంతరం లేవదీశారు.

సవరణ బిల్లులోభాగం ఆర్థిక నిబంధన నిబంధనలలో 69 (1)నిబంధన ప్రకారం బిల్లు ప్రతిపాదన చెల్లదని శ్రీ మిశ్రా అభ్యంతరం లేవదీశారు.

రాష్ట్రాలలోగూడా యిటువంటి సుంకం విధించే వానికి ఒకఆదేశం ద్వారా పిలుకలుగీటుతుంది కాబట్టి, యిది రాజ్యాంగవిరుద్ధమని శ్రీ మిశ్రా అన్నారు.

ఇది రాజ్యాంగబద్ధం అవునోకాదో తేల్చవలసింది న్యాయస్థానాలే అని ఆర్థిక సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ అన్నారు. ఈ సవరణ బిల్లు మామూలుగా జరిగే చర్యయేగాబట్టి ఆర్థిక నిబంధన అనవసరమని కేంద్ర సహాయ మంత్రి అన్నారు.

శ్రీ మిశ్రా వాదనను శ్రీయుతులు నాథ్ పాయ్, మధులిమాయే, హెచ్. ఎన్. ముఖర్జీలు సమర్థించారు. ఇంతవంటి అభ్యంతరాన్నే యిదివరకు సూడా ఆమోదించినట్లు శ్రీ ముఖర్జీ అప్పుడు అధ్యక్షస్థానంలో వున్న ఉపసభాపతికి గుర్తు చేశారు.

ఇదివరకే చేసిన కొన్ని ఏర్పాట్లను కొనసాగించటానికే యీ బిల్లు ఉద్దేశించబడిందని శ్రీ పంత్ పునరుద్ఘాటించారు. దీనికి సంబంధించిన ఖర్చుకు యిదివరకే పార్లమెంటు ఆమోదించింది అని ఆయన అన్నారు.

ఈ సవరణ వలన ఖర్చుపెరిగే అవకాశం వున్నదని ఉపసభాపతి అన్నారు. ఇటువంటి బిల్లుకు జతగా ఆర్థిక బిల్లు సమర్పించడం చట్టరీతా అవసరం అని ఆయన ఆయన అభిప్రాయం చెబుతూ న్యాయశాఖ మంత్రి అభిప్రాయాలను ఉపసభాపతి కోరారు.

ఉప న్యాయశాఖ మంత్రి శ్రీ సతీష్ ప్రసంగిస్తూ అత్యవసర పరిస్థితిలో చేసిన ఒక చట్టం కొనసాగింపునకు అవసరమైన కొన్ని ఏర్పాట్లను యీ సవరణ బిల్లులో చేశారు అని అన్నారు. 69 నిబంధన ప్రకారం ఆర్థిక నివేదిక అవసరమా కాదా అనేదే ఇప్పుడు పరిశీలించవలసిన అంశం. ఖర్చు ఎంతో లేదో నిర్ణయించవలసినది ఎవరు? అనే అంశంపై న్యాయశాఖ ఆర్థికశాఖ సరిశీలన జరిపినవి. ఇది సవరణ బిల్లు మాత్రమేగాబట్టి అదనపు ఖర్చు వుండదని ఆర్థికశాఖ నిర్ణయించింది అని శ్రీ సతీష్ సవరించారు.

ఇదివరకు ఒకసారి ఆర్థిక మంత్రిత్వ శాఖ చేసిన పునర్విచారణలో ఖర్చుపెరుగుదలకు అవకాశం వున్నట్లు తెలిసింది అని ఉప సభాపతి అన్నారు. అందుచేత యీ అంశాన్ని తిరిగి సమగ్రంగా పరిశీలించవలసిందిగా ఆయన కేంద్ర ఆర్థిక మంత్రిని కోరారు.

అవసరమైతే ఆర్థిక నివేదికతో సహా బిల్లును ప్రతిపాదించవలసిందిగా ఉపసభాపతి ఆర్థిక మంత్రిని కోరారు.

———:o:———

మైసూర్ ద్వైవార్షిక ఎన్నికలు

రెండు స్థానాలలో కాంగ్రెసు ఓటమి

బెంగుటూరు, మే 6 : కోలార్ జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి శ్రీ ఎం. సి. ఆంజనేయరెడ్డి (కాం) శాసన మండలికి ఎన్నికైనారు. శ్రీ రెడ్డికి 263 వోట్లు వచ్చాయి. అతనికి సన్నిహితంగా నున్నిన ప్రత్యర్థి శ్రీ వెంకటరామయ్యకు 91 వోట్లు వచ్చాయి. కాని కాంగ్రెసు నేడు రెండు స్థానాలను కోల్పోయింది. బెంగుటూరు జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గంలోను, చిత్రదుర్గ నియోజక వర్గంలో కూడా కాంగ్రెసు వోడి పోయింది. కాని బెల్గాం ఉత్తర కర్ణాటక కొలార్‌లలో కాంగ్రెసు తన స్థానాలను నిలుపుకున్నది. రాష్ట్ర కాంగ్రెసులో పేర్కొనబడిన శ్రీ నుబ్బప్ప మాజీ ఎం. ఎల్. ఏ. ఆయ స్వతంత్రపార్టీ అభ్యర్థి మీద వోడిపోవడం ప్రత్యేకంగా పేర్కొనదగ్గ విషయం.

———:o:———

విచ్ఛిన్న శక్తుల ముప్పు ఎదుర్కొనే శక్తి

దేశానికివున్నట్లు రాష్ట్రపతి విశ్వాసం

న్యూఢిల్లీ, మే 7 : జాతిపట్ల ప్రజల నిశ్చితమైన భాష, మత, ప్రాంతీయ విచ్ఛిన్న శక్తుల నుంచి ముప్పు ఎదురైనా ప్రస్తుత దశ నుంచి సురక్షితంగా బయటపడేందుకు దేశానికి గల స్థోమతపట్ల తనకు విశ్వాసం వున్నదని రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్రపతిభవన్‌లో సమావేశమైన పండితులను ఉద్దేశించి డాక్టర్ జకీర్‌హుస్సేన్ ప్రసంగించారు.

గత ఫిబ్రవరి నెలలో డాక్టర్ జకీర్ హుస్సేన్ 71వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రచురించిన "డాక్టర్ జకీరు హుస్సేన్‌కు సమర్పితమైన సంపుటి" ని శ్రీ హుస్సేన్‌కు బహూకరించడానికి ఈ సభ ఏర్పాటయింది.

———:o:———

న్యూఢిల్లీ, మే 6—పైలట్స్, టెక్నికల్ అధికారుల సంస్థ ప్రధాన కార్యాలయాన్ని బీహార్‌లోని షాహాబాద్‌నుండి, ఢిల్లీ పరిధాబాద్‌లవంటి కేంద్రాలకు మార్చాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సెంట్రోలరుం రసాయనాల సహాయ మంత్రి నేడు లోక్‌సభలో తెలియజేశారు.

డి నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

మా సీపీ కన్‌పెక్షనరీ ఫ్యాక్టరీ, అజోవూ బాడ్‌కు సంబంధించిన ఒక సోల్డ్ జీప్ వ్యాన్ ఉన్నది అన్నదోటనే అదు పత్రితైన అమ్మకము నకు గలదు. టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు రేది 14—5—1968. ఇతర వివరములకు ఈ క్రింద సంతకం చేసిన వారిని సంప్రదించండి.

అసిస్టెంట్ సేల్స్ ఆఫీసర్,
ఫతే మైదాన్ రోడ్, హైదరాబాద్.

మీరు,
దానిని
"వింత పానీయం"
అని పిలుస్తారు
నడిపిన, తక్షణ

నిమ్స్
మధుర పానీయపు టాబ్లెట్స్
ఒక నిమ్స్ టాబ్లెట్‌ను ఇప్పుడే ఒక గ్లాసు వర్షపు నీటిలో వేయండి. నిమిషంలో మీకు రుచిగల పానీయం తయారవుతుంది.
• ఆరంజ్ • పైన్ ఆపిల్ • కాస్టబెర్రీ • మ్యాంగో • కోలా • లెమన్ • రోజ్ • నిమ్స్ • టి • రిలీఫ్
తక్షణ రుచులు
నిమ్స్ ప్రొడక్ట్స్, లాహోర్, (పాకిస్తాన్) ఇండియా
ఏజెంట్స్: రాజ్‌కోట్ ట్రేడింగ్ కం
4, బండర్ వీధి, మద్రాసు—1.

ఫ్యూ
కొంచెం తగ్గింది
సాల్‌జాన్
ఇంకొంచెం తగ్గింది
సాల్‌జాన్
రంగు రంగుల అనేక బాదల నివారణి
—సాల్‌జాన్ సేవించగానే
పూర్తిగా పోయింది.
సాల్‌జాన్ సేవిస్తే ఫ్లూ అట్టే పోతుంది,
ఫ్లూ వచ్చకుండు సాల్‌జాన్‌ను
సేవిస్తే వెంటనే ఆకలి తగ్గగలదని, అజీర్ణం, మనశ్శమంపడేసి, కాంతివాన్పులను, ఆకలి నాన్పులను తీసివేయగల శక్తి ఫ్లూకు వుంటుంది.
సాల్‌జాన్‌ను సర్వదా వెంట వుంచుకోండి
సాల్‌జాన్ స్మిత్, స్టానిస్ట్రీట్ & కంపెనీ లిమిటెడ్‌వారి ఉత్పత్తి
146 సంవత్సరాలుగా జీవితాలను తయారుచేయడంలో పేరు గాంచినది
18, కాన్వెంట్ రోడ్, కలకత్తా-14.



మీ
పంప్
VOLTAS
పుష్కలమైన నీళ్లతో పెరుగుటకు

Lister LAKSHMIRATAN
లిస్టర్ - లక్ష్మీరతన్ ఆయిల్ ఇంజిను
• సమర్థమైనది • నమ్మకమైనది • పొదుపైనది
• క్రూడ్ ఆయిల్ మీద పనిచేసేది
ఏటికి ఆమ్మకము తరువాత వాల్టాస్ వారి సర్వీసు లభిస్తుంది.
6 హెచ్.పి. 650 ఆర్.పి.ఎమ్.
8 హెచ్.పి. 850 ఆర్.పి.ఎమ్. హెడలు కూడ లభిస్తుంది.



తయారు చేయువారు:
ఇంగ్లండులోని ఆర్. ఎ. లిస్టర్ & కంపెనీ లిమిటెడ్ వారి అనుమతితో
లక్ష్మీరతన్ ఇంజినీరింగ్ వర్క్స్ లిమిటెడ్, ఫరీదబాదు
ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ అప్పుకింద లభ్యమవుతుంది
డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్ అగ్రో-ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ డివిజన్
87/D రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.
అధికారం పొందిన డీలర్లు:
* ఆటో డీజిల్ ఇంజన్స్, తాడేపల్లిగూడెం * ఆర్. అమ్మిరాజు & కంపెనీ, కొవ్వూరు * బాలభాస్కర్ కమర్షియల్ ఏజన్సీస్, రాజంపేట * సర్కార్స్ అక్రిమిల్ స్టోర్స్, కాన్వెంటు వీధి, విజయవాడ—1. * చౌదరి ట్రేడర్స్, రామచంద్రపురం * శ్రీ దత్తాత్రేయ ఇంజనీరింగ్ కంపెనీ, సెయిల్‌రోడ్, కాకినాడ * కేవల ఆటో ఏజన్సీస్, ట్రంక్‌రోడ్, కావలి * శ్రీ కుమార హరనాథ్ ఇంజనీరింగ్ కంపెనీ, నికిందరాబాద్—3, కర్నూలు, విజయవాడ—1, నిడదవోలు, రాజమండ్రి * శ్రీ మల్లికార్జున ఇంజనీరింగ్ కంపెనీ, సుబేదారుపేట, నెల్లూరు * లక్ష్మీ ఇంజనీరింగ్ కంపెనీ, కావలి * శివ ఇంజనీరింగ్ కంపెనీ, స్టేషన్‌రోడ్, గుంటూరు * సదరన్ ఏజన్సీస్, ఏలూరు, కాకినాడ, పరంగల్ & రాజమండ్రి * ఎ. శ్రీనివాసులు ఎ. రామకృష్ణమ్మ, ఖమ్మం, * సుందరరాజులు & కంపెనీ, గాంధినగర్, నెల్లూరు * లక్ష్మీ ఎలక్ట్రికల్స్, పెనుగొండ, అనంతపూరుజిల్లా * శ్రీ బద్రీహార్డ్‌వేర్ మార్ట్, గాంధిబజార్, అనంతపురం * గుడ్‌విల్ ట్రేడర్స్, 2/126, అవెన్యూరోడ్, మచిలీపట్నం, చిత్తూరు జిల్లా.

వేసవి రోజున సేదతీరే చల్లటి ఊహా



ఉత్సాహాన్నిచ్చే
వేసవి పానీయం
COFFEE BOARD
కాఫీ బోర్డు • బెంగుళూరు

ఐస్
కాఫీ
అమిత రుచికరమైనది
సేద తీరుస్తుంది

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor; S Sambhu Prasad Phore Vijayawada 5667 5226.

కారణజన్ముడు దేశోద్ధారకుడు

తాడికొండ సభలో శ్రీ నడింపల్లి జోహార్లు

తాడికొండ, మే 6— "పూజారికి పేరుని శక్తి తెలియదు. పెద్దంతో తిరిగినా పంతులుగారి శక్తి మీకన్నవారికు ఎక్కువ తెలియదు. ప్రకాశంలాంటి వారితో పంతులుగారు ఎక్కువగా తిరుగుతుండేవారు. అక్కడ, షేజాహాను, శివాజీ, బాలగంగాధర తిలక్‌ల లాగా పంతులుగారు కారణజన్ములు, మహోన్నతులు కొన్ని ఘన కార్యముల కొరకు జన్మించి, వాటిని సాధించగానే వెళ్లిపోతారు. ప్రకాశం, పంతులుగారు ఇద్దరే మన రాష్ట్రంలో చెప్పతగిన వ్యక్తులు, బొంబాయిలో. ఆంధ్రుల మనోజ్ఞాన్ని స్థాపించి, ఆంధ్రరాష్ట్ర నినాదం చేశారు. భగవంతుడు పంతులుగారిని ఇందుకే పుట్టించాడు. "ఆంధ్ర పత్రిక" లేకపోతే మనది అంధదేశమే. పంతులుగారికి పరప్రసాదంగా అమృతాంజనం లభించి గొప్ప సంపదనకు దారితీసింది. ఆయన గొప్పదేయుడు. పంతులుగారి అవిరళ కృషిలో ఏర్పాటైన ఆంధ్ర రాష్ట్రానికి ప్రకాశం గారు స్వరూపమిచ్చి, తీర్చిదిద్దారు. వారిద్దరూ పరనారాయణులన్నంటివారు.

ప్రకాశంగారిది కర్మదాత్రత్వం. పంతులుగారిది శివదాత్రత్వం. త్యాగంచేసిన వారందరూ పంతులుగారికి పోటీరారు. అదే వారిలోని ప్రత్యేకత. నిజానికి, మహాత్మాజీ ఆడిగినదే తడవుగా చెక్కువ్రాసి ఇచ్చారు. వారి టంకసాల అక్షరాలు తూచారం. రజస్వలానంతర సంఘ వ్యవలేక వివాహం విజయవాడలో ఆనాడు రాష్ట్రవ్యాప్తంగా జరిపారు. శ్రీ రాజగోపాలాచారి, పంతులుగారితోపాటు వెల్లూరులో 'ఏ' క్లాసులో జైలు శిక్ష అనుభవించే భాగ్యం వారికు కలిగింది. అప్పుడు ప్రభుత్వం సరిగా తిండి పెట్టేవారుకారు. అప్పుడు పంతులుగారు తమ స్వంత డబ్బుతో అందరికీ మంచి తిండి పెట్టించేవారు. పతిత జనోద్ధరణకు అమూల్యమైన కృషి చేశారు. పంతులుగారు గతించినా వారి దివ్యజ్యోతి భారతావని వున్నంతవరకూ ప్రజలందరూ వెలుగుతూ వుంటుంది. ఆయనొక కథా తపస్వి. పాట శాలల్లో పంతులుగారి కృషిని, చరిత్రనూ బోధించునట్లుగా, పాఠ్యాంశములో పొందుపరచునట్లుకు ప్రభుత్వం తోడ్పడాలి. వారికి జేజేలు జోహార్లు" అని గుంటూరు జిల్లా కాంగ్రెస్ వాది శ్రీ నడింపల్లి, లక్ష్మీ నరసింహారావు వంటలు నివ్వసాయంత్రం చుట్టుపక్కల జరిగిన దేశోద్ధారకుని శత జయంతి సభకు అధ్యక్షత వహిస్తూ ప్రసంగించారు.

శ్రీ గిడేశ్వరస్వామివారి ఆలయంలో శత జయంత్యుత్సవం నిరాడంబరంగా జరిగింది. శ్రీ జి. వి. నర్సయ్య ప్రార్థన చేశారు. 'ఆంధ్రపత్రిక' పక్షాన శ్రీ వి. ఆర్. కె. మోహనరావు సదస్యులకు స్వాగతం చెప్పారు. రాష్ట్రంలో బహుకొద్దిచోట్ల మాత్రమే పంతులుగారి శిలా విగ్రహములు కలవని, గ్రామంలో కూడా గ్రామస్థుల, పెద్దల సహకారంతో పంతులుగారి శిలా విగ్రహాన్ని ప్రతి ప్రేమించుకొనే భాగ్యం లభ్యమైనదని, రాష్ట్రం నిండే వన్నె తెచ్చిన తేజోమూర్తులైన పంతులుగారి స్వాత్మ స్మృతి చిహ్నాన్ని గ్రామ పంచాయితీ, పంచాయతీ సమితివారు ఏర్పాటు చేయాలని కోరారు.

శ్రీ వంగల శ్రీ రామావధాని సభను ప్రారంభిస్తూ, ఆంధ్ర దేశానికేగాక భారతావని కంతకూ పంతులుగారు ముఖ్యులనీ, రాష్ట్ర తత్వం వారితోనే ప్రారంభమైనదనీ, స్వర్గీయన్యాపతి సుబ్బారావుగారు పంతులుగారికి మహావరులనీ అన్నారు. దిన పత్రిక ప్రారంభించిన తరువాత సాహిత్యాభివృద్ధికొరకు పంతులుగారు భారతిని ఏర్పరచారు. ప్రాచీనకవుల అముద్రిత గ్రంథాలన్నింటినీ ఆంధ్ర గ్రంథమాల తరుపున వెలుగులోకి తెచ్చారు. వారు మహా పండితులనుటకు తార్కాణం. భగవద్గీతకు వారి వ్యాఖ్యానమే.

శ్రీ నండూరి వెంకటస్వామిరాజు తెలుగు లర్జి నాటకంలో ఒకసారి పంతులుగారి పాత్రను ధరించే అదృష్టం తనకు కలిగిందన్నారు. వారి ఘన కార్యాలను మనం స్మరిస్తూ, ఆచరణలో పెట్టినప్పుడే మనం వారిని నిజంగా గౌరవించిన వారమగుదుమన్నారు. దేవాలయ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి మాట్లాడుతూ నిత్యదాత, కళా ప్రపూర్ణ దేశోద్ధారక బిరుదములు పంతులుగారికి ముమ్మార్లు లభించినవన్నారు. ఇటువంటి మహా పురుషులను స్మరించుటకు రాజకీయ, కుల, మత, వర్గ విభేదాలు అడ్డు రావన్నారు. భాషాద్యమం, రాష్ట్రోద్యమం, సాంఘికోద్యమాలలో పంతులుగారికి లభించిన కీర్తి చిరస్థాయిగా వుండగలదని, వారికి వారే సాటి అని అన్నారు.

కవితాశాల కవులే కార్యదర్శి శ్రీ బొమ్మారెడ్డి కృష్ణార్జునరెడ్డి రత్నగర్భుడు సభాలోపని గుప్తదానపరులు, అన్ని రంగాలలో శేషుడు ప్రజ్ఞను సంపాదించిన పంతులుగారిని కష్టించి దుకు గర్విస్తున్నదని, పరిజనోద్ధరణకు, దేవాలయాల జీర్ణోద్ధరణకు, కాంగ్రెస్ సంస్థ భాగ్యోన్నతికి వారు ఎనలేని సేవ చేశారని, ఇటువంటి మహనీయుల పద్యంలు, జయంతులు ప్రతిచోటా, ప్రతి ఏటా జరపాలని కోరుతూ వందన సమర్పణ చేశారు.

పంతులుగారి చిత్రపటాన్ని అవిష్కరించి శ్రీ నరసింహారావుగారు అవిష్కరించి, భద్రరుపరాలను మేళ భక్త్యంజలి ఘటించారు. సదస్యులు పంతులుగారిపట్ల పరిపన్న భక్తి ప్రపత్తులను వెల్లడించారు. వారిని సన్మానిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించి, చిత్రపటానికి భక్త్యంజలి ఘటించారు.

ప్రారంభంలో బస్సు స్టాండు సెంటరులో గల పంతులుగారి శిలావిగ్రహానికి గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్రీ నందిపాటి సుబ్బారావు పుష్పగుచ్ఛాలు వేశారు. పంతులుగారి గ్రామ పౌరులంతా భక్త్యంజలి ఘటించారు. (స్వ.వి.)

ఉక్కు లావాదేవీలు

సుబహ్మణ్యం నిర్దోషి

కేంద్ర మంత్రివర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 6— 1959 ఉక్కు లావాదేవీలనివారణ సంఘం సమర్పించిన నివేదికను కేంద్ర మంత్రివర్గం నేడు పరిశీలించింది. మాజీ ఉక్కు శాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చాలని కేంద్రమంత్రివర్గం నిర్ణయించింది.

ఈ లావాదేవీలతో సంబంధం వున్న అధికారులలో శ్రీ భూతలింగంతో సహా ఎవరూ కూడా దురుద్దేశంతో వ్యవహరించలేదనీ అయితే వారిలో కొందరు పరిపాలనా బాధ్యతలను నిర్వహించలేదన్న విషయం పరిశీలించవచ్చునని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ విషయంలో ఆయా అధికారులపై, ఆయా శాఖల పాయిలో బాధ్యత తీసుకోగారని తెలుస్తున్నది.

ప్రభుత్వ నిర్ణయంపై కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి శ్రీ సేఠీ త్వరలో ఒక ప్రకటన చేయగలరట.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్జీవనరామ్ అధ్యక్షతన గల కేంద్రమంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికను కేంద్ర మంత్రివర్గం పరిశీలించింది (యు. ఎస్. ఐ.)

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 3 వ తేదీన హైదరాబాదు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కమలా నెహ్రూ మహిళా పాలిటెక్నిక్ హాస్టలు భవనానికి శంకుస్థాపనచేశారు. ఈ ఉత్సవానికి మంత్రి శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు.

గుంటూర్లో మరో రైలు స్టేషన్ ఏర్పాటు

పట్టాభిపురంవద్ద నెలకొల్పడానికి నిర్ణయం

"ఆంధ్రపత్రిక" (పతినిధి) గుంటూరు, మే 6:

ఇక్కడి పట్టాభిపురంవద్ద రైలు స్టేషన్ నిర్మాణానికి దక్షిణ మధ్య రైల్వేమండలం అధికారులు అంగీకరించారు. త్వరలో విజయవాడ డివిజనల్ సూపరింటెండెంట్ ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తారని తెలియవచ్చింది.

గుంటూరులో మరొక అంబులు రైలు స్టేషన్ ఏర్పాటు చేయవలసిన అవసరం గురించి ఇటీవల జరిగిన దక్షిణ మధ్య రైల్వే మండలం సలహా మండలి సమావేశంలో స్థానిక భారత వాణిజ్యమండల ప్రతినిధి శ్రీ వేమూరి గుర్నాథం వివరించారు.

పట్టాభిపురంలో స్టేషన్ నిర్మించడంవల్ల పటణంలోని కొరిటిపాడు, గుజ్జనగుళ్ళ, జ్యూట్‌మిల్ మొదలైన ప్రాంతాలవారికి, నల్లపాడు, కొండలరావు గ్రామాల వారికి, పాలిటెక్నిక్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రం ప్రాంతాల వారికి ఎక్కువ ప్రయోజనం చేకూరగలదు. పట్టాభిపురంలో రైలుస్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజలు చిరకాలంగా కోరుతున్నారు.

గుంటూరు నుండి విజయవాడకు రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతంలో అదనంగా ఒక రైలు నడపడానికి, గుంటూరు స్టేషన్ 1వ ప్లాటుఫారంపై పూర్తిగా కప్పువేయడానికి, పార్సిల్ ఆఫీస్‌వద్ద 100 సైకిళ్ళు నిలిపే స్థాండు యుటకు అధికారులు అంగీకరించారు.

స్టేషన్ సమీపంలోని లోడ్డు హోల్డ్ బిడ్డి మధ్యలో గల మెట్లనుండి స్టేషన్ లోనికి సరాసరి కాలిబాట వేయడానికి రైల్వే అధికారులు అహదించారు. అయితే దీనికు పురపాలక సంఘంవారు తమ ఆమోదాన్ని ఇంకా తెలియజేయనందున పని జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

గుంటూరు నుండి విజయవాడకు మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల మధ్య రైళ్ళు లేవు. ఈ వేళల్లో ఒక రైలు ఏర్పాటుచేసే ప్రతిపాదనను కూడా అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుసున్నది.

—:o:—

వేఘునా నదిలో లాంచి మునక

న్యూఢిల్లీ, మే 6: తూర్పు పాకిస్తాన్‌లోని మేఘునానదిలో నేటి తెల్లవారుఝామున 175 మంది ప్రయాణికులను తీసుకొని వెళ్ళుతున్న ఒక లాంచి, మరొక దానితో ఢీకొని తలక్రిందులైందని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

వారిలో వందమంది ప్రయాణికులు ఈదుకుని ఒడ్డుకు రావడమో రక్షింపబడటమో జరిగిందని, మిగతావారు మరొకలాంచి లోనికి ఎక్కించుకొబడినట్లు నిశ్చయించబడుతున్నదని రేడియో తెలిపింది.

—:o:—

సైగాన్, మే 6: నేడక్కడ వియత్నాంగ్‌లు జరిపినదాడిలో నలుగురు పత్రికా విలేకరులు కూడా మరణించారు. వీరిలో ఇద్దరు రాయిటర్ విలేకరులు. వీరు సాయిగాన్ ప్రాంతంలోకి తెల్లరంగు జీపులో వెడుతుండగా గెరిల్లాలు కాల్పులు జరిపారు.

రాష్ట్రవ్యాప్తంగా పోస్టల్ సమ్మె

ఒంగోలు అధికారి చర్యకు నిరసన:

హెూంగార్డులచేఉత్తరాలబట్వాడా: కృషి

హైదరాబాదు, మే 6: తపాలాశాఖలోని మూడవ తరగతి (గుమస్తాలు, నాలుగవతరగతి ఉద్యోగులు, పోస్ట్‌మెన్ నేడు కలం సమ్మె జరిపినందున విజయవాడ, విశాఖపట్నాలు మినహా ఆంధ్రప్రదేశ్ అంతటా ఉత్తరాల బట్వాడా సహా తపాలా సర్వీసులు నిలిచిపోయాయి.

పోస్ట్‌మెన్, మూడు, నాలుగు తరగతులకు చెందిన అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం ఆంధ్రసర్కిల్ శాఖ యిచ్చిన పిలుపుపై ఈ సమ్మె జరిగింది.

సమ్మె పూర్తిగా జయప్రదమైనదనీ, విజయవాడ, విశాఖపట్టణాలలో ఉద్యోగులు యథాప్రకారంగా పనులకు హాజరయ్యారని ఈ సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఒంగోలు డివిజన్ సూపరింటెండెంట్ యూనియన్ వ్యతిరేక కార్యకలాపాలకు నిరసనగా ఈ సమ్మెను తలపెట్టారు. అక్కడి ఉద్యోగులు మూడురోజులక్రితం సమ్మె ప్రారంభించారు. ఆంధ్ర సర్కిల్‌లోని 16 డివిజన్లలోను పదింటిలో శనివారంనుంచి సమ్మె ప్రారంభమైంది.

హైదరాబాదులోని జి. పి. ఓ. నుంచి, సికిందరాబాదులోని పెద్ద పోస్టాఫీసు నుంచి పత్రరాలేవీ బట్వాడాకాలేదు.

అధికార ప్రతినిధి ఎవరు మాట్లాడుతూ, రెండు పెద్ద పోస్టాఫీసుల్లోని పోస్ట్‌మెన్ మూకుమ్మడిగా పనులలోనికి రాలేదని చెప్పారు. గుమాస్తాలు కొద్ది మంది రావడంవల్ల పనివారార్థరను, రిజిస్ట్రేషన్‌లను తీసుకుని, పింఛ్ డెలివరీ ఏర్పాటు చేసి దానికి పీలు కలిగిందన్నారు.

ఒంగోలు, నెల్లూరుతాదాలు, జూబిలీలోని రెండు డెలివరీ ఆఫీసులు మామూలుగానే పనిచేశాయి.

జంటనగరాలలోను, జిల్లాలలోను ఉత్తరాల బట్వాడాను తేపటినుంచి హెూంగార్డులు పనిచేస్తున్నట్లుకూడా అయిన చెప్పారు.

16 డివిజన్‌లోను ఎనిమిదింటిలో సమ్మె జరిగిందనీ, అక్కడయినా సమ్మె పెద్ద పోస్టాఫీసులలో మాత్రమే జరిగిందనీ, యిందువల్ల 25 శాతం మంది ఉద్యోగులు మాత్రమే సమ్మెలో పాల్గొన్నట్లు అయిందనీ ఆయన అన్నారు.

పి. ఎం. జి ఆఫీసు ముందు ఏడుగురి నిరాహారదీక్ష

ఇక్కడి పోస్టు మాస్టర్ జనరల్ ఆఫీసు ముందు ఏడుగురు యూనియన్‌నాయకులు నేటినుంచి నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించారు. అంతకుముందు అధికారుల యూనియన్ వ్యతిరేక విధానాన్ని ఖండిస్తూ తపాలా ఉద్యోగులు నినాదాలు చేశారు.

ఈ సమ్మె కాలాన్ని ఉద్యోగులు పనిలోనికి రానట్లుగా పరిగణించగలమని పి. ఎం. జి. చెప్పారు. కాని యిందువల్ల యీ సమ్మె కాలంలో జీతం రాకపోవడంవల, దీనివల్ల ఇంక్రిమెంట్లకు, ప్రమోషన్‌లకు దెబ్బ తగలడంవల్ల యిందుకు ఉద్యోగులు సమ్మతించడంలేదు.

—:o:—

కొత్త పది రూపాయల నోటుకు కొత్త రంగు

న్యూఢిల్లీ, మే 7— రూపాయి నోటుకు, కొత్త పదిరూపాయల నోటుకు తేడాను తెలిగ్గా కనిపెట్టడానికి వీలుగా కొత్త పదిరూపాయల నోట్లను యింకో రంగులో ముద్రించి త్వరలో విడుదల చేస్తారు.

ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న లోక్‌సభలో వ్రాతపూర్వకంగా యీ విషయాన్ని తెలియజేస్తూ, కొత్త పదిరూపాయల నోటు పరిమాణం యిప్పుడున్న నోట్ల పరిమాణంలోనే వుండగలదన్నారు.

పరిమాణం తగ్గించబడిన కొత్త పదిరూపాయల నోట్లను మడతపెట్టి రూపాయల నోట్లలో కలిపినట్లయితే, వాటికి, నీటికి తేడా కన్పించడంలేదని ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా ఈ నిర్ణయాన్ని తీసుకొన్నారు.

కాగితంధరలపై కంట్రోలు రద్దు

న్యూఢిల్లీ, మే 7: అన్నిరకాల కాగితంపై ధరల కంట్రోలును ఉపసంహరించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం వెంటనే అమలులోకి వచ్చింది.

కాగితం ధరలను క్రమబద్ధం చేస్తూ 1962 లోను, 1959 లోను ఆమోదించిన తీర్మానాలను కూడా ప్రభుత్వం రద్దు చేసింది.

అర్థిక కార్యదర్శుల సంఘం కొంతకాలం క్రితం కాగితం ధరలపై సమగ్రమైన పరిశీలన జరిపి, ఉత్పత్తిని విస్తృతం చేయడానికి అవసరమైన కొత్త పెట్టుబడి దృష్ట్యా కాగితం ధరలు ఏ మాత్రం గిట్టుబాటుగా లేవని అభిప్రాయపడింది.

కాగితం పరిశ్రమను 1966 జూలైలో లైసెన్సు పద్ధతి నుంచి మినహాయించారు. అయితే వున్న వాటి స్థోమతును పెంచడానికి గాని కొత్తవాటిని నెలకొల్పడానికి గాని ఇంత వరకు ఎలాంటి ప్రతిపాదనలు రాలేదు.

గ్రామీణ పరిశ్రమల సంస్థగా ఖాదిబోర్డు

అశోకమెహతా సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, మే 6—ప్రభుత్వం ఇస్తున్న పన్నుమీలకు లోబడి ఆర్థిక స్వయం సమృద్ధి దశకు చేరుకొనేటట్లు ఖాదీ పరిశ్రమను అభివృద్ధి చేయాలని ఖాదీ, గ్రామ పరిశ్రమల సంఘం సిఫార్సు చేసింది.

ప్రస్తుతం వున్న అఖిలభారత ఖాదీ గ్రామోద్యోగ సంస్థను గ్రామీణ పరిశ్రమలు మంజూరిగా రూపొందించాలని, రాష్ట్ర ఖాదీ సంస్థలను, గ్రామీణ పరిశ్రమల సంస్థగా రూపొందించాలని ఆ సంఘం సిఫార్సు చేసింది.

కేంద్ర మంత్రి శ్రీ అశోక్ మెహతా అధ్యక్షత గల కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సంఘాన్ని 1966 లో నియమించింది. ఉద్యోగుల విషయంలో ఖాదీ పరిశ్రమకు ఒక ముఖ్యస్థానం వున్నది. అయితే అధిక లాభాలు తెచ్చే వ్యవసాయ పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన అవసరం కూడా ఆవశ్యమైనది అని ఆ సంఘం తన నివేదికలో పేర్కొన్నది.

పై నివేదికను నేడు రాజ్యసభకు సమర్పించారు.

1953 లో స్థాపించబడిన 1957 లో చట్టబద్ధమైన రూపొందించిన నాటినుండి ఖాదీ గ్రామోద్యోగ సంస్థ పరిధిలో సాధించిన ప్రగతినిసమీక్షించవలసిందిగా సంస్థ పరమైన మార్పులు ఏమేమి చేయాలో సూచించవలసిందిగా ఈ సంఘాన్ని కోరారు.

శ్రీ అశోక్ మెహతా అధ్యక్షతన గల ఈ సంఘంలో ఖాదీ సంస్థ అధ్యక్షుడు శ్రీ డెబర్, 8 మంది పార్లమెంటు సభ్యులు, కొంత మంది అర్థికవేత్తలూ వారు.

గ్రామీణ ప్రాంతాలలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి బాధ్యతను రాష్ట్ర సంస్థలకు అప్పగించాలని ఈ సంఘం సిఫార్సు చేసింది. సంప్రదాయ సిద్ధంగా వస్తున్న ఖాదీ పరిశ్రమవంటి వాటిని అభివృద్ధి చేయటానికి సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలని కూడా ఆ సంఘం సిఫార్సు చేసింది.

ఆకాశవాణి

గురువారం, మే 9

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 చెంబై వైద్యనాథ భాగవతర్ 7.45 వాద్యగోష్ఠి 7.55 సూక్తిముక్తావళి 8.30 గాత్రం మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 గాత్రం 1.40 చిత్రగీతి.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 బజారు ధరలు 6.30 గ్రామజిల్లా 7.15 పురాణ కాలక్షేపం 7.30 చిత్రగీతి 7.45 రాగం, తానం, పల్లవి. 8.30 పరిజనుల పత్రం 9.15 ఢిల్లీనుండి రిలే 9.30 అ. భా. రూ. కార్యక్రమం 10.00 ఎస్. సీతః గాత్రం 10.00 జనగణమన.

హైదరాబాద్—బి

(283 మీ)

మ. 2.00 పయోలిన్ 2.20 పయోలిన్ 2.30 కమలాబాయ్‌పోత్‌దార్ 2.50 సుగం సంగీత్.

రా. 7.30 ఫిల్మ్ సౌండ్ 8.00 ప్రసంగం 8.15 కమలాబాయ్ పోత్‌దార్ 8.40 కమలాబాయ్ పోత్‌దార్ 9.00 చిత్రపటాలు 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 వాద్య సంగీతం 7.15 సంగీత శిక్షణ 7.30 గాత్రం

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 గాత్రం.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 బాలవిహార్ 6.30 ఫిల్మ్ సంగీతం 7.15 పంటనీమలు 7.45 రాగం, తానం, పల్లవి 8.40 గానసుధ 9.15 ఢిల్లీనుండి రిలే 9.30 అ. భా. రూ. కార్యక్రమము 10.00 నాదస్వరం 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.45 సూక్తి ముక్తావళి 7.00 వేణువు 7.30 గాత్రం 8.45 గీతమంజరి 9.15 గాత్రం 10.00 గాత్రం 10.30 మధుర గీతం.

మ. 12.00 చిత్రగానం 12.30 గాత్రం 1.00 గాత్రం 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం

సా. 6.00 రూపకం 6.45 చిత్రగానం 8.00 మృదంగం 9.30 గాత్రం 10.00 చిత్రగానం 10.30 పాటలు 11.00 జనగణమన.

కృష్ణా జిల్లా దాళ్వా లెవీ

1.2 లక్షల టన్నుల దాన్యం నిర్ణయం

బందరు, మే 7: కృష్ణాజిల్లానుంచి దాళ్వా సీజనులో లెవీ కోటాగా 1.2 లక్షల టన్నులు నిర్ణయించినట్లుగా జిల్లా సప్లయి అధికారి శ్రీ ఎస్. బాలసింగ్ పేర్కొన్నారు. మొదటి సంవత్సరం నిర్ణయించిన ధరలే రేటికి వరి సాయని వివరాలు రూపొందించవలసి ఉందని అన్నారు.

బంటుమిల్లి తంతి టెలిఫోను కార్యాలయం

పబ్లిక్ కాల్ కార్యాలయంతో తంతి టెలిఫోన్ కార్యాలయాన్ని బంటుమిల్లికి మంజూరుచేయడం జరిగింది. ఆ కార్యాలయం త్వరలోనే పని చేయడం ప్రారంభిస్తుంది. (స్వ. వి.)

—:o:—

ఇద్దరు బాలుర సజీవ దహనం

నిజామాబాదు జిల్లాలో దుర్ఘటన

హైదరాబాద్, మే 6: నిజామాబాద్ జిల్లాలోని ఒక గ్రామంలో నిన్న సంభవించిన అగ్నిప్రమాదం కారణంగా ఇద్దరు బాలురు సజీవంగా దహనమయ్యారని నేడు ఇక్కడ అధికార రీత్యా సమాచారం అందింది.

—:o:—

భద్రావతి ఫ్యాక్టరీలో ప్రేలుడు

ఐదుగురికి తీవ్ర గాయాలు

షిమోగా, మే 6: ఇక్కడకు సుమారు పదిమైళ్ళ దూరంలోని భద్రావతి ఇనుము, ఉక్కు కర్మాగారంలో 30 అంగుళాల పెద్ద ఒకటి ఈ ఉదయం ప్రేలిపోయిన కారణంగా ఐదుగురు వ్యక్తులకి తీవ్రంగా గాయపడ్డారు.

డయాబిటిస్ చక్కెరవ్యాధి రోగులకు అమూల్య ఔషధం!

అన్నం—పంచదార ఏమాత్రం విషేదం లేదు!

అతిమూత్రం, అధిక దప్పిక, బలహీనత, గండి, అలర్, మూత్రపిండాలు స్వాస్థ్యం తప్పుట, నిద్దుర లేకపోవుట, దృష్టి దోషము, కాళ్ళ, శరీరమంతా బాధ, తల తిరుగుట, దిన దినవ ఆరోగ్యము క్షీణించుట మొ: ఈ వ్యాధియొక్క లక్షణములు. ఈ వ్యాధి గ్రస్తులు జాగు చేయుటగాని, లేక మంచి చికిత్స పొందకుండినగాని క్షయ, పక్షవాతం, రాచపుళ్ళు, క్యాన్సర్, హృద్రోగము ఇత్యాది బాధలకు గురికావలసి వస్తుంది. భారత దేశంలో ప్రఖ్యాతిపొందిన డయాబిటిస్ స్పెషలిస్టు శ్రీ ఎస్. ఎం. కాదరి కొద్ది మోతాదులతోనే గుణం కనిపించగల ఈ మందును వారి పంక పారంపర్యముగ తోగలకు ఇస్తూ, వ్యాధి నయం చేస్తూవున్నారు. వ్యాధిగ్రస్తులు లేక వారికి సంబంధించినవారు. రోజూ ఉ: 9 నుండి మ. 1 గం. సా. 4 నుండి రా. 7 గం. వరకు శ్రీ ఎస్. ఎం. కాదరి గారిని స్వయంగా సంప్రదించవలెను. మేనేజరు,

యాకూత్‌పురా పోలీస్ స్టేషను దగ్గర, హైదరాబాదు—23.